ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Disircts

సంపుటి - 03 సంచిక -6 | పేజీలు - 8 వెల - 03/- | శుక్రవారం 1 మే 2026

# పలు భూ కేటాయింపులకు కేబినెట్ ఆమోదం

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ముగిసిన ఏపీ క్యాబినెట్ సమావేశం**

- వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 41 కీలక అంశాలకు మంత్రిమండలి గ్రీన్ సిగ్నల్
- అమరావతి నిర్మాణ పనులు, కరకట్టకు నిధులు, పోలవరం నిర్వాసితులకు లబ్ధి
- 23 ఏళ్లుగా ఎదురుచూస్తున్న కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతులు
- 6 జిల్లాల్లో టిడిపి జిల్లా కార్యాలయాలకు స్థలాల కేటాయింపు
- పలు సంస్థలకు భూ కేటాయింపులు, కొత్త ప్రాజెక్టులకు పరిపాలన ఆమోదం



**అమరావతి ఏప్రిల్ 30 (రిపబ్లిక్ న్యూస్) :**
రాజధాని అమరావతిలో పలు నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతిచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం జరిగిన మంత్రిమండలి సమావేశంలో పలు నిర్ణయాలను తీసుకున్నారు. సమావేశం అనంతరం రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ విలేకరులకు మంత్రివర్గ నిర్ణయాలను వివరించారు. సచివాలయం, శాఖాధిపతులు, జిఎడి టవర్స్ నిర్మాణానికి సంబంధించిన రూ.2,540 కోట్లతో కేబినెట్ అనుమతిచ్చింది. అదే విధంగా అమరావతి క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్స్‌ను రూ.1,208 కోట్ల వ్యయంతో నిర్మించడానికి అనుమతించింది. రాష్ట్ర శాసనసభ భవన నిర్మాణానికి, పాలవాగులపై సివిల్ స్ట్రక్చర్ పనులకు రూ.798 కోట్లకు ఆమోదం తెలిపింది. భూసమీకరణకు సంబంధించిన భూముల్లో అభివృద్ధి పనులకు రూ.580 కోట్లు మంజూరుకు సుముఖత వ్యక్తం చేసింది. అదేవిధంగా రాజధాని అమరావతిలో విద్యుత్ లైన్ల రీ-రూటింగ్‌కు రూ.1,180 కోట్ల ప్రాజెక్టుకు కూడా ఆమోదం లభించింది. **మిగతా 2లో...**



# హర్మూజ్‌కి కొత్త దశ

- అమెరికా వ్యూహాలు బెడిసికొట్టాయి: ఖమేనీ
- పుతిన్ తో ఫోన్లో మాట్లాడిన ట్రంప్
- మళ్లీ దాడి చేయొద్దని రష్యా హెచ్చరిక
- సడలని యుద్ధ భయాలు గల్ఫ్ షేర్లు పతనం




**న్యూఢిల్లీ ఏప్రిల్ 30 (రిపబ్లిక్ న్యూస్) :**
పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రమవుతున్నాయి. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నప్పటికీ ఇరు దేశాల మధ్య మాటల యుద్ధం నడుస్తుంది. అమెరికా అద్యక్షుడు ట్రంప్ ఇరాన్ లొంగిపోవాలని**మిగతా 2లో...**

# కెరీర్ బిల్డింగ్ లక్ష్యం

- యూనివర్సిటీల్లో కోర్సుల రీస్ట్రక్చరింగ్
- విద్యాశాఖ సమీక్షలో సిఎం చంద్రబాబు ఆదేశం
- ప్రాథమిక స్థాయి నుండి పిజి వరకు పాఠ్యాంశాల మార్పు
- పరిశోధన, ఆవిష్కరణల కేంద్రాలుగా విశ్వవిద్యాలయాలు

**అమరావతి ఏప్రిల్ 30 (రిపబ్లిక్ న్యూస్) :**
రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు అందిస్తోన్న వివిధ కోర్సులను రీస్ట్రక్చరింగ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సచివాలయంలో గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత, భవిష్యత్ అవసరాలను అందిపుచ్చుకునేలా ప్రాథమిక స్థాయి నుంచి పిజి వరకూ వివిధ పాఠ్యాంశాలను మార్పు చేయాలన్నారు. కెరీర్ బిల్డింగ్, కేరక్టర్ బిల్డింగ్ జరిగేలా విద్యా వ్యవస్థ ఉండాలన్నారు. ఆరోగ్యం, టెక్నాలజీతో పాటు బెస్ట్ ప్రాక్టీసెస్‌ను నేర్పించేలా ఈ పాఠ్యాంశాలు ఉండాలని సూచించారు. రీసెర్చ్, ఇన్నోవేషన్, స్టార్టప్‌లను ప్రోత్సహించేలా విద్యా వ్యవస్థ మార్పులను**మిగతా 2లో...**



# జగన్ ను మళ్లీ సీఎం చేసేంత వరకు విశ్రమించబోం

- ఇడుపులపాయలోని వైఎస్సార్ సమాధి వద్ద అంబటి రాంబాబు ప్రతిజ్ఞ
- కేసుల నిమిత్తం కడప జిల్లాకు వచ్చిన అంబటి
- ఎన్ని కేసులు, దాడులు ఎదురైనా తగ్గేదే లేదని వ్యాఖ్య




**కడప ఏప్రిల్ 30 (రిపబ్లిక్ న్యూస్) :**
ఇడుపులపాయ వేదికగా ఏపీ రాజకీయం మరోసారి వేడెక్కింది. వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తనపై నమోదైన కేసుల విచారణ నిమిత్తం కడప జిల్లాకు వచ్చారు. తొలుత గండి వీరాంజనేయ స్వామిని దర్శించుకున్న అంబటి, అనంతరం ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్‌ను సందర్శించి నివాళు లర్పించారు. **మిగతా 2లో...**

# కాలానికి అనుగుణంగా చట్టాలు

- లైంగికదాడికి గురైన బాలిక గర్భవిచ్ఛిత్తిపై సుప్రీం కీలకవ్యాఖ్యలు
- ఆ ఘటన వారిని జీవితాంతం వెంటాడుతుంది : సీజేఐ
- బాధిత బాలిక, ఆమె తల్లిదండ్రులదే తుది నిర్ణయమని స్పష్టం
- లైంగికదాడికి గురైన బాలిక గర్భవిచ్ఛిత్తిపై సుప్రీం కీలకవ్యాఖ్యలు

**న్యూఢిల్లీ ఏప్రిల్ 30 (రిపబ్లిక్ న్యూస్) :**
లైంగికదాడి కారణంగా గర్భం దాల్చిన బాలికకు గర్భవిచ్ఛిత్తిపై ఎలాంటి పరిమితులు లేకుండా చట్ట సవరణ చేయాలని కేంద్ర ప్రభుత్వానికి సర్వోన్నత్య న్యాయస్థానం సూచించింది. చట్ట పరమైన వ్యవస్థ కాలంతో పాటు మార్పు చెందాలనీ, బాధితుల గౌరవానికి ప్రాధాన్యత ఇవ్వాలని ధర్మాసనం స్పష్టం చేసింది. గర్భవతి అయిన బాధిత బాలిక విషయంలో ఎయిమ్స్ దాఖలు చేసిన క్యూరే టీవ్ పిటిషన్‌పై గురువారం**మిగతా 2లో...**



# గూడూరులో 45.8 డిగ్రీల ఉష్ణోగ్రత..
## ఈ సీజన్ లో ఇదే రికార్డ్!

- నెల్లూరు జిల్లా గూడూరులో రికార్డు స్థాయిలో 45.8 డిగ్రీల ఉష్ణోగ్రత
- రాష్ట్రవ్యాప్తంగా 216 మండలాల్లో 41 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- రానున్న రెండు రోజులు తీవ్ర వడగాల్పులు, అకాల వర్షాల హెచ్చరిక
- పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం
- ప్రజలు, రైతులు జాగ్రత్తగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచన



# బాలికలదే పైచేయి

**ఏపీ టెన్త్ ఫలితాల విడుదల..**

**మొత్తం 85.25 శాతం ఉత్తీర్ణత నమోదు**

- బాలికల ఉత్తీర్ణత శాతం 87.90%.. బాలుర ఉత్తీర్ణత 82.68%
- గత ఏడాదితో పోలిస్తే 4 శాతానికి పైగా పెరిగిన ఉత్తీర్ణత
- ప్రభుత్వ పాఠశాలల్లోనూ మెరుగైన ఫలితాలు




**అమరావతి ఏప్రిల్ 30 (రిపబ్లిక్ న్యూస్) :**
ఏపీలో పదో తరగతి విద్యార్థుల నిరీక్షణకు తెరపడింది. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఉదయం 11 గంటలకు టెన్త్ పబ్లిక్ పరీక్షల ఫలితాలను విడుదల చేశారు. ఈ ఏడాది మొత్తం 85.25 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఆయన ప్రకటించారు. గత ఏడాదితో పోల్చి చూస్తే ఉత్తీర్ణత శాతం 4 శాతానికి పైగా పెరగడం గమనార్హం.

**బాలికల హవా.. మెరుగైన ప్రభుత్వ పాఠశాలలు**
ఎప్పటిలాగే ఈసారి కూడా పదో తరగతి ఫలితాల్లో బాలికలు తమ సత్తా చాటారు. బాలికల ఉత్తీర్ణత శాతం 87.90% కాగా, బాలుర ఉత్తీర్ణత 82.68% వద్ద నిలిచింది. దీంతో బాలురపై బాలికలు స్పష్టమైన ఆధిక్యం కనబరిచారు. అదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల పనితీరు కూడా మెరుగుపడింది.**మిగతా 2లో...**

# కార్మికవర్గ స్ఫూర్తితో ముందుకెళ్తున్నాం

- జవాబుదారీతనం పెంచేందుకే సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానం
- విద్యార్థులకు సకాలంలో పాఠ్య సామగ్రి అందాలి
- ప్రతి విద్యార్థి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలి : సంక్షేమ శాఖలపై సమీక్షలో ముఖ్యమంత్రి
- కార్మికవర్గ స్ఫూర్తితో ముందుకెళ్తున్నాం
- -మేడే శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ ఏప్రిల్ 30 (రిపబ్లిక్ న్యూస్) :**
విద్యార్థులకు పాఠ్య సామగ్రి సరఫరా విషయంలో సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానం ద్వారా జవాబుదారీతనం పెరుగుతుందని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు.**మిగతా 2లో...**



# మా వాటానిధులు వెంటనే విడుదల చేయండి..

- తెలంగాణకు ఏపీ తెలుగు అకాడమీ డిమాండ్
- సుప్రీంకోర్టు ఆదేశించినా తెలంగాణ ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని ఆరోపణ
- నిధుల కొరతతో అకాడమీ కార్యకలాపాలకు తీవ్ర ఇబ్బందులున్నాయన్న ఛైర్మన్ విల్సన్
- ఇంటర్ పుస్తకాల బకాయిలు రూ.50 కోట్లు కూడా రావాల్సి ఉందని వెల్లడి

**అమరావతి , హైదరాబాద్ ఏప్రిల్ 30 (రిపబ్లిక్ న్యూస్) :**
రాష్ట్ర విభజన జరిగి దశాబ్దం దాటినా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య ఆస్తుల పంపకాల వివాదాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా తెలుగు అకాడమీకి సంబంధించిన నిధుల అంశం మరోసారి తెరపైకి వచ్చింది. రాష్ట్ర విభజన ఒప్పందం ప్రకారం ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీకి రావాల్సిన వాటా నిధులను తెలంగాణ**మిగతా 2లో...**



# బాలికలదే పైచేయి

**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వ పాఠశాలల్లో ఈసారి 78.39 % ఉత్తీర్ణత నమోదైంది. గతేడాది(72.8%)తో పోలిస్తే ప్రభుత్వ బడుల్లో ఉత్తీర్ణత శాతం పెరగడం రాష్ట్ర విద్యావ్యవస్థకు సానుకూల సంకేతంగా భావిస్తున్నారు.

ఫలితాల విడుదల అనంతరం మంత్రి లోకేశ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, పేరెంట్స్‌కు అభినందనలు తెలియజేస్తూ ప్రత్యేకంగా ట్వీట్ చేశారు. "ఈ ఫలితాలు మన విద్యార్థుల పట్టుదలను, ఉపాధ్యాయులు, కుటుంబాల బలమైన మద్దతును ప్రతిబింబిస్తాయి. విజయం సాధించిన వారందరికీ నా హృదయపూర్వక అభినందనలు. ఈసారి ఉత్తీర్ణత సాధించని వారు దయచేసి నిరాశ చెందవద్దు. ఫ్యామిలీ, ఉపాధ్యాయులు, సమాజం మద్దతుతో మీరు మరింత బలంగా తిరిగి వస్తారు. మన విద్యార్థులే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు వెన్నెముక, ప్రతి బిడ్డ విజయం సాధించేలా చూడటానికి మేము కట్టుబడి ఉన్నాము" అని లోకేశ్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. కాగా, ఏపీలో మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు పదో తరగతి పరీక్షలు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా 3415 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన ఈ పరీక్షలకు సుమారు 6.40 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 6,22,074 మంది రెగ్యులర్ విద్యార్థులు కాగా, 18,842 మంది ప్రైవేట్‌గా పరీక్షలు రాశారు. ఫలితాల విడుదలతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఉత్కంఠకు తెరపడినట్లయింది.

# గూడూరులో 45.8 డిగ్రీల ఉష్ణోగ్రత..

ఆంధ్రప్రదేశ్‌లో ఎండలు మండిపోతున్నాయి. నెల్లూరు జిల్లా గూడూరులో రికార్డ్ స్థాయిలో ఉష్ణోగ్రత నమోదైంది. గురువారం అక్కడ ఏకంగా 45.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ సీజన్‌లో రాష్ట్రంలో ఇదే అత్యధిక ఉష్ణోగ్రత కావడం గమనార్హం.

రాష్ట్రవ్యాప్తంగా 216 మండలాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. రానున్న రెండు రోజుల పాటు రాష్ట్రంలో భానుడి భగభగలు కొనసాగుతాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ హెచ్చరించారు. రేపు పార్వతీపురం మన్యం, పోలవరం జిల్లాల్లోని 9 మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఆయన తెలిపారు.మరోవైపు, ద్రోణి ప్రభావంతో కొన్ని జిల్లాల్లో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ వివరించారు. రేపు శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, పోలవరం, నెల్లూరు, అనంతపురం, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడొచ్చని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు, వ్యవసాయ కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వర్షం పడే సమయంలో చెట్ల కింద ఆశ్రయం పొందవద్దని ఆయన స్పష్టం చేశారు. ఒకవైపు తీవ్రమైన ఎండలు, మరోవైపు పిడుగులతో కూడిన వర్షాల హెచ్చరికలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు.

# హర్మ్యూజ్‌కి కొత్త దశ

**మొదటిపేజీ తరువాయి**

ఇరాన్ ఓడరేవులపై అమెరికా నావికా దిగ్బంధనం గల్ఫ్‌లో అంతరాయాలను మరింత తీవ్రతరం చేస్తుందని, దాని లక్ష్యాలను సాధించడంలో విఫలమవుతుందని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ అన్నారు. సముద్ర దిగ్బంధనం లేదా ఆంక్షలను విధించే ఏ ప్రయత్నమైనా అంతర్జాతీయ చట్టానికి విరుద్ధమని, విఫలమవుతుందని పెజెష్కియన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటువంటి చర్యలు ప్రాంతీయ భద్రతను పెంపొందించడంలో విఫలమవడమే కాకుండా, పర్షియన్ గల్ఫ్‌లో ఉద్రిక్తతకు, శాశ్వత స్థిరత్వానికి అంతరాయానికి మూలమని ఆయన అన్నారు.

**ఇరాన్ పై దాడులు చేయొద్దు : పుతిన్**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్‌పై దాడులను అమెరికా తిరిగి ప్రారంభించొద్దని ట్రంప్ నకు తెలిపారు. ఇరు దేశాల నేతలు గురువారం ఫోన్ లో మాట్లాడుకున్నారని, ఈ సందర్భంగా కాల్పుల విరమణను పొడిగించాలనే ట్రంప్ నిర్ణయం "సరైనది" అని పుతిన్ అన్నారని క్రెమ్లిన్ సహాయకుడు యూరి ఉషాకోవ్ విలేకరులకు తెలిపారు. అయితే, ఇరాన్ పై సైనిక చర్య తిరిగి ప్రారంభమైతే ఆ ప్రాంతానికి, ప్రపంచానికి చాలా నష్టం జరుగుతుందని పుతిన్ స్పష్టం చేశారని, అయితే ట్రంప్ ఉక్రెయిన్ పై యుద్ధాన్ని ముగించాలని పుతిన్ కు చెప్పారని ఉషాకోవ్ తెలిపారు.

# జగన్ ను మళ్లీ సీఎం చేసేంత వరకు విశ్రమించబోం

**మొదటిపేజీ తరువాయి**

ఈ సందర్భంగా ఆయన చేసిన 'ప్రతిజ్ఞ' పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. కూటమి ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్య పద్ధతిలోనే కూలదోస్తామని, వైఎస్ జగన్ ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసే వరకు విశ్రమించబోమని ఆయన ప్రతిజ్ఞ చేశారు. ఎన్ని కేసులు, దాడులు ఎదురైనా వెనక్కి తగ్గేదే లేదని స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యల విషయంలో తాను ఇప్పటికే వివరణ ఇచ్చి, క్షమాపణలు చెప్పినప్పటికీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ఈ సందర్భంగా అంబటి ఆరోపించారు. తన ఇల్లు, కార్యాలయంపై దాడులు చేసిన వారిని వదిలేసి, బాధితుడైన తనపైనే కేసులు పెట్టి అరెస్ట్ చేయడం అన్యాయమని ఆయన మండిపడ్డారు. ఈ పరిణామాలన్నీ రాజకీయ కుట్రలో భాగమేనని దుయ్యబట్టారు.

# తెలుగు రాష్ట్రాలకు చల్లటి కబురు

### తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు ద్రోణి

### తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం

**హైదరాబాద్ /అమరావతి ఏప్రిల్ 30 (రిపబ్లిక్ న్యూస్) :** తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్న నేపథ్యంలో వాతావరణ శాఖ ఉపశమనం కలిగించే వార్త చెప్పింది. ద్రోణి ప్రభావంతో అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వచ్చే మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురు గాలులు సహా పిడుగులతో కూడిన జల్లులు కురుస్తాయని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ. ఎత్తులో ద్రోణి విస్తరించి ఉంది. ఫలితంగా.. ఏపీలోని దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో మూడు రోజుల పాటు అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశముంది. గురువారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా పిడుగులతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో గంటకు 50- 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముంది. శుక్ర, శనివారాల్లో పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవడం సహా గంటకు సుమారు 40 - 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో వేడి, తేమ సహా అసౌకర్యమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడనున్నట్టు సమాచారం. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం.. ద్రోణి/వాయు అస్థిరత ఇప్పుడు దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ. ఎత్తులో విస్తరించి ఉంది.

# మా వాటానిధులు వెంటనే విడుదల చేయండి..

**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏపీ తెలుగు, సంస్కృత అకాడమీ ఛైర్మన్ ఆర్‌డీ విల్సన్ డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం వాటిని బేఖాతరు చేస్తోందని ఆయన ఆరోపించారు.నిధుల కొరత కారణంగా ఏపీ తెలుగు, సంస్కృత అకాడమీ కార్యకలాపాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని విల్సన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు, సమగ్ర శిక్షా అధికారులకు లేఖలు రాసినట్లు గుర్తుచేశారు. మరోవైపు ఏపీ ఇంటర్మీడియట్ పాఠ్యపుస్తకాల ముద్రణకు సంబంధించి రావాల్సిన రూ.50 కోట్ల బకాయిలను కూడా ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు.

రాష్ట్ర విభజన తర్వాత తెలుగు అకాడమీ ఆస్తులు, డిపాజిట్లను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య 58:42 నిష్పత్తిలో పంపిణీ చేయాలని గతంలోనే ఒప్పందం కుదిరింది. దీనిపై సుప్రీంకోర్టు సైతం జోక్యం చేసుకుని, ఏపీ వాటాను 6 శాతం వడ్డీతో సహా చెల్లించాలని 2021 హైకోర్టు తీర్పును సమర్థిస్తూ ఆదేశాలు జారీ చేసింది. అయినప్పటికీ తెలంగాణ నుంచి స్పందన లేదని ఏపీ అకాడమీ వర్గాలు చెబుతున్నాయి.ఈ సందర్భంగా విల్సన్ ఏపీ ప్రభుత్వానికి పలు విజ్ఞప్తులు చేశారు. తమిళనాడు తరహాలో ఏపీలో వర్చువల్ అకాడమీ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, అకాడమీ భవనం కోసం ప్రభుత్వం భూమి కేటాయిస్తే రూ.15 కోట్లతో నిర్మిస్తామని తెలిపారు. తెలుగు, సంస్కృత అకాడమీ చైర్మన్‌కు కేబినెట్ హోదా కల్పించాలని కోరారు. ప్రైవేట్ విద్యా సంస్థలు కూడా అకాడమీ పుస్తకాలను కొనుగోలు చేసేలా ప్రభుత్వం ఆదేశాలివ్వాలని, అకాడమీలో ఖాళీగా ఉన్న 13 పోస్టులను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

# పలు భూ కేటాయింపులకు కేబినెట్ ఆమోదం

**మొదటిపేజీ తరువాయి**

న్యూ ఢిల్లీలో 11.53 ఎకరాల్లో నూతన ఏపి భవ్నాణానికి రూ.124.50 కోట్లతో ఆమోదం లభించింది. ఈ భవనాన్ని ఎన్‌బిసిసి నిర్మించనుంది. హోం శాఖలో స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌కు చెందిన 385 మంది కానిస్టేబుళ్లకు పదోన్నతులు కల్పించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. న్యాయ శాఖలో హైకోర్టు, జిల్లా న్యాయ వ్యవస్థల్లో మొత్తం 21 కొత్త పోస్టులను సృష్టించేందుకు కేబినెట్ అనుమతిచ్చినట్టు మంత్రి చెప్పారు. న్యూ ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌లో అడ్వకేట్స్-ఆన్-రికార్డ్ కార్యాలయంలో ఆఫీస్ మేనేజర్ పోస్టును సెక్షన్ ఆఫీసర్ స్థాయికి అప్‌గ్రేడ్ చేసేందుకు సుముఖత వ్యక్తం చేసింది.రబీ (2025-26) సీజన్‌కు వరి సేకరణ కోసం మార్క్‌ఫెడ్‌కు ఎన్‌సిడిసి నుంచి రూ.1,800 కోట్ల వర్కింగ్ క్యాపిటల్ రుణం పొందేందుకు ప్రభుత్వ హామీతో అనుమతి ఇచ్చింది. రాష్ట్రంలోని నాలుగు క్లస్టర్లలో వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టులకు 2 శాతం స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇవ్వగా, మున్సిపల్ లీజులు, అద్దెల విధానాన్ని ఏకీకృతం చేసేందుకు మార్పులు చేశారు. మ్యుటేషన్ చార్జీలను రాష్ట్రవ్యాప్తంగా ఏకీకృతం చేసేందుకు చట్ట సవరణలను కేబినెట్ ఆమోదించింది. కృష్ణా నది వరద నిరోధక పనులకు రూ.443 కోట్లతో ఆమోదించిందిది. ల్యాండ్ పూలింగ్ స్కీమ్‌లో సవరణలు చేస్తూ వార్షిక అన్యుయిటీ పెంపు, అప్పు మాఫీ కట్-ఆఫ్ తేదీ సరళీకరణకు నిర్ణయం తీసుకున్నారు. అమరావతి పరిధిలో రెవెన్యూ శాఖకు చేసిన భూ కేటాయింపును రద్దు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

**పోలవరం నిర్వాసితుల కోసండ**

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ఇళ్ల నిర్మాణ సహాయం రూ.2.85 లక్షల నుంచి రూ.3.57 లక్షలకు పెంచగా, ఇంటి స్థలం ఉన్న వారిని విలువను రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షలకు పెంచారు. అలాగే పోలవరం కాలువ పనులు, హంద్రి-నీవా ప్రాజెక్ట్ ఆధునీకరణకు రూ.309 కోట్ల సవరించిన అంచనాలను ఆమోదించింది. పుట్టపర్తిలో కేంద్ర ప్రభుత్వ సంస్థ డిఆర్‌డిఓ ఆధ్వర్యంలో డిఫెన్స్ ప్రాజెక్ట్‌కు సుమారు 600 ఎకరాల భూమి కేటాయించేందుకు అనుమతి ఇచ్చారు. అలాగే ఎపిఐఐసి పనుల కోసం రూ.75 కోట్ల రుణానికి ప్రభుత్వం హామీ ఇచ్చింది. పోర్టుల విభాగంలో మూడు ఫిషింగ్ హార్బర్ల నిర్మాణానికి రూ.1,586 కోట్ల సవరించిన అంచనాకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టులతో మత్స్యకారులకు మెరుగైన సదుపాయాలు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది. కిసాన్ డ్రోన్ ప్రాజెక్టులను ఋ ఏడాది కొనసాగించేందుకు అనుమతి ఇవ్వడంతో పాటు, కేంద్ర నిధులను తిరిగి పొందేందుకు చర్యలు చేపట్టాలని నిర్ణయించింది. ఎపిపిసిసి, డిస్కంలకు ఆర్‌ఇసి నుంచి తీసుకున్న రూ.7 వేల కోట్ల రుణాలకు ప్రభుత్వ హామీ పొడిగింపుకు ఆమోదం తెలిపింది.

**భూ కేటాయింపులు ఇలాడ**

విజయనగరం జిల్లా, కనపాక అయ్యన్నపేటలో 2 ఎకరాలుటిడిపి జిల్లా కార్యాలయం కోసం

ప్రకాశం జిల్లా, ఒంగోలు కొత్త మామిడిపాలెంలో 2 ఎకరాలు టిడిపి జిల్ల కార్యాలయం కోసం

కర్నూలు జిల్లా, కళ్ళూరు గ్రామంలో 1.50 ఎకరాలు భూమిని టిడిపి జిల్లా కార్యాలయం కోసం

తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరంలో 2 ఎకరాలు టిడిపి జిల్లా కార్యాలయం కోసం

ఏలూరు జిల్లా, టౌన్ ప్రాంతంలో 1.61 ఎకరాలు భూమి టిడిపి జిల్లా కార్యాలయం కోసం

-పార్వతీపురం జిల్లా, సుందరనారాయణపురంలో 2 ఎకరాలు టిడిపి జిల్లా కార్యాలయ కోసం

# కెరీర్ బిల్డింగ్ లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి**

అందిపుచ్చుకోవాలన్నారు. ఈ దిశలో పాఠశాల, ఇంటర్, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధిపై విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చేలా వివిధ కోర్సులు రూపొందించాలని ఆదేశించారు. దీని కోసం ఐఐటీ చెన్నై సహా వివిధ ప్రతిష్టాత్మక సంస్థల నుంచి సిఫార్సులు తీసుకుని విద్యాశాఖలో అమలు చేయాలని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాలు పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్రాలుగా మారాలని పేర్కొన్నారు. గేమ్ చేంజర్లుగా మారనున్న లాజిస్టిక్స్, గ్రీన్ ఎనర్జీ లాంటి రంగాల్లోనూ కొత్త కోర్సులు తీసుకురావాలని చెప్పారు. డిమాండ్‌కు అనుగుణంగా ఈ కోర్సులు రావాల్సిన అవసరముందన్నారు. క్వాంటం టెక్నాలజీపై రాష్ట్రంలో మొట్ట మొదటగా కోర్సును ప్రారంభించటంపై ఆంధ్రా యూనివర్సిటీని ఆయన అభినందించారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు అంతర్జాతీయంగా పోటీ పడాలని, దీనికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతీ యూనివర్సిటీకి ఏదో ఒక పారిశ్రామిక సంస్థతో అనుసంధానమై ఉండేలా చూడాలని సూచించారు. యూనివర్సిటీల్లో జర్మన్ సహా వివిధ విదేశీ భాషల్లో శిక్షణ కోసం ఓ విభాగం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. యూనివర్సిటీ రికార్డులను కూడా ఆన్‌లైన్ చేయాలని సూచించారు. త్వరలో రాష్ట్రంలో వివిధ ప్రతిష్టాత్మక సంస్థలు లాజిస్టిక్స్, ఏవియేషన్, హార్టికల్చర్ యూనివర్సిటీలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చాయని సీఎం తెలిపారు.

**త్వరలో స్టూడెంట్స్ ఇన్నోవేషన్ కాంక్లేవ్**

విద్యార్థులకు కొత్త ఆలోచనలు వచ్చేలా వారితో ఓ ఏఐ కాన్ఫరెన్సు నిర్వహించాలని ముఖ్యమంత్రి చెప్పారు. దానికి స్టూడెంట్స్ ఇన్నోవేషన్ కాంక్లేవ్ గా పేరు పెట్టాలని సూచించారు. విద్యార్థులకు అన్ని పోషకాలూ అందేలా మధ్యాహ్న భోజన మెనూను రూపొందించాలని సూచించారు. మానసిక, భౌతిక ఎదుగుదలకు అనుగుణంగా ఆహారం అందేలా చూడాలని స్పష్టం చేశారు. హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కిచెన్ గార్డెన్లను అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. లీప్ యాప్ ద్వారా తల్లితండ్రులు కూడా విద్యార్థుల హాజరు, వారి పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లోనూ సాంకేతికతతో కూడిన ఉత్తమ విద్యను అందించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఆటిజం సహా దివ్యాంగ విద్యార్థులకు విద్యాబోధనలో ఎలాంటి ఆటంకాలు లేకుండా శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. క్రీడలతో పాటు మానసికోల్లాసానికి కో-కరిక్యులర్ యాక్టివిటీస్ ను పెంచాలని తెలిపారు. ఇంటర్ లో విద్యార్థులకు వివిధ కాంబినేషన్లలో కోర్సులు అందుబాటులో ఉండేలా చూడాలని, దీనిపై అధ్యాపకులకు కూడా రీఓరియంటేషన్ నిర్వహించాలని సూచించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా కోర్సులను రీస్ట్రక్చర్ చేస్తున్నట్లు వెల్లడించారు. వన్ క్లాస్ వన్ టీచర్ పాఠశాలలను పెంచేలా చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రస్తుతం పాఠశాలల్లో ఎన్ రోల్ మెంట్ ను కూడా పెంచుతున్నట్లు తెలిపారు. ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకూ పాఠ్యాంశాలను మార్పు చేయటంతో పాటు బ్రిడ్జి కోర్సులు కూడా విద్యార్థులకు అందిస్తున్నామని తెలియచేశారు.ఈ సమీక్షలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఇంటర్మీడియట్ కమిషనర్ పి రంజిత్ భాషా, పాఠశాల విద్య కమిషనర్ తమీర్ అన్సారియా, కళాశాల విద్య కమిషనర్ భరత్ గుప్తా, స్కిల్ డెవలప్మెంట్ ఎండి గణేష్, సమ్రగ శిక్ష డైరెక్టర్ బి శ్రీనివాస్, ఉన్నత విద్యామండలి చైర్మన్ మధుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికవర్గ స్ఫూర్తితో ముందుకెళ్తున్నాం

**మొదటిపేజీ తరువాయి**



విద్యార్థులకు అవసరమైన సామగ్రిని సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు. దుస్తులు, నోటు పుస్తకాలు, ఇతర సామగ్రి సకాలంలో అందితే విద్యార్థులు చదువుపై పూర్తి స్థాయిలో శ్రద్ధ చూపుతారని తెలిపారు. విద్యాశాఖతో పాటు బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖలు, ఎస్సీ డెవలప్‌మెంట్ శాఖల పరిధిలోని విద్యా సంస్థల్లోగల విద్యార్థులకు అందజేసే సామగ్రి సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్‌పై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గురువారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో దుస్తులు, నోటు పుస్తకాలు, ట్రంక్ పెట్టెలు, ఇతర సామగ్రి సరఫరాకు సంబంధించి ఏ శాఖకు ఆ శాఖ ప్రొక్యూర్‌మెంట్, సరఫరా చేపట్టడంతో అవకతవకలకు ఆస్కారం ఉండేదన్నారు. వాటిని అరికట్టేందుకు సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానాన్ని తీసుకువచ్చామని సీఎం తెలిపారు. అటువంటి అవకతవకలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందనీ, సరఫరాదారుల ప్రయోజనాలు కాపాడేందుకు కాదన్నారు. విద్యార్థులకు అందజేసే నోటు పుస్తకాలు, ట్రంక్ పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు, ట్రాక్ షూట్లు, బెడ్ షీట్లు, స్కూల్ బ్యాగులు, ఐడీ కార్డులు, యూనిఫాంలు అన్నీ నాణ్యమైనవే ఉండాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యతతో పాటు సకాలంలో అందడంపైనా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. జూన్ 15 నాటికి విద్యార్థులకు అవసరమైన సామగ్రి అందాలనీ, ఆ వెంటనే సరఫరాదారులకు చెల్లింపులు పూర్తి చేస్తామని సీఎం తెలిపారు.

విద్యార్థులకు అందజేసే వస్తువులకు సంబంధించి మండల స్థాయిలో ఒక నోడల్ అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. అక్కడి నుంచి క్షేత్ర స్థాయిలో గ్రామాల్లోని పాఠశాలలు, హాస్టళ్లకు వస్తువుల సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలనీ, సరఫరాకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు తీయించాలని అన్నారు. అదే విధంగా ప్రతి విద్యార్థికి అవసరమైన సామగ్రి అందిందా లేదా చెక్ చేసుకోవాలని ఆయన ఆదేశించారు. నోటు పుస్తకాలు, యూనిఫాం, ఇతర సామగ్రిని అందుకున్న తర్వాత వారి భావాలను తెలియజేసేందుకు విద్యార్థుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, విద్యాశాఖల మధ్య సమన్వయానికి ఒక కమిటీని నియమించాలని ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి షఫీఉల్లా, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాల మాయాదేవి, సెర్ప్ సీఈవో దివ్య, ఉన్నత విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి సంతోష్, టీజీబీసీడబ్ల్యూఆర్ఐఈఎస్ కార్యదర్శి బి.సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కాలానికి అనుగుణంగా చట్టాలు

**మొదటిపేజీ తరువాయి**

సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చీలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఎయిమ్స్ తరపున అదనపు సొలిసిటర్ జనరల్ (ఏఎస్జీ) ఐశ్వర్యభాటి వాదనలు వినిపించారు. ప్రస్తుతం బాధిత బాలిక గర్భం కొనసాగించడం ఆమెతో పాటు పుట్టబోయే బిడ్డకు మంచిదని నివేదించారు. ఈ అభ్యర్థనపై అభ్యంతరాలను వ్యక్తం చేసిన ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆ బిడ్డపై నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వానిది లేదా వైద్య సంస్థలది కాకుండాడ బాధిత బాలిక, ఆమె తల్లిదండ్రులదై ఉండాలని వ్యాఖ్యానించింది. 'దయచేసి మీ(కేంద్ర ప్రభుత్వాన్ని) చట్టాన్ని సవరించండీ. లైంగికదాడి కారణంగా గర్భం దాల్చినప్పుడు కాలపరిమితి ఉండకూడదు. మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టం ఉండాలి' అని పేర్కొంది.

ఆ ఘటన బాధితురాలికి మాయని మచ్చ:సీజేఐ

ఎయిమ్స్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం పలు అంశాలను ప్రస్తావించింది. 'ఇది బాలికపై లైంగికదాడి కేసు. ఇది బాధితురాలికి జీవితాంతం మచ్చ. మానసిక క్షోభ మిగులుస్తుంది. బాధితురాలు తల్లి కావాలి. కానీ ఆ బాధను అనుభవించిన తల్లిని కాకుండా బిడ్డ(కడుపులోని పిండం)పైనే ఎక్కువ దృష్టి పెడుతున్నారు' అని సీజేఐ వ్యాఖ్యానించారు. దీంతో ఆ బాలిక ఆరోగ్యంపై శాశ్వత ప్రభావం లేకపోతే గర్భవిచ్ఛిత్తిని నిర్వహించడం, ఆమె ఆరోగ్య సమస్యల విషయంలో నిపుణులతో బాధితురాలికి, ఆమె తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని జస్టిస్ బాగ్చి వ్యాఖ్యానించారు. ఆ తర్వాత బాలిక, ఆమె తల్లి దండ్రులు తీసుకునే నిర్ణయాన్నే కోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని స్పష్టం చేశారు.

గర్భాన్ని కొనసాగించడమే బిడ్డ శ్రేయస్సుకు మేలు : ఎయిమ్స్

లైంగికదాడి కారణంగా ఓ బాలిక గర్భం దాల్చగా ఆ కేసులో ఆమె ఇష్టానికి వ్యతిరేకంగా గర్భాన్ని మోయమని బలవంతం చేయలేమని సుప్రీంకోర్టు ధర్మాసనం గత విచారణలో వ్యాఖ్యానించింది. 20 వారాల(ఏడు నెలల) గర్భాన్ని తొలగించుకోవడానికి కోర్టు అనుమతిచ్చింది. ఈ ఆదేశాలను పున: సమీక్షించాలని ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) క్యూరేటివ్ పిటిషన్ దాఖలు చేసింది. ఏడు నెలల గర్భాన్ని తొలగిస్తే తీవ్రమైన వైకల్యాలతో శిశువు జన్మించే అవకాశం ఉందని అందులో ప్రస్తావించింది.

## హుసేనాపురం ఉపాధి హామీ పనికి వెళ్లిన శ్రామికురాలు వడదెబ్బకు మృతి చెందిన అమీ నాబి





**ఓర్వకల్లు ప్రతినిధి, ఏప్రిల్ 30,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండలం హుసేనాపురం గ్రామంలో ఉపాధి హామీ పనికి వెళ్లిన శ్రామికురాలువడదెబ్బకు గురై మృతి చెందిన అమీ నాబి హుస్నాపురం గ్రామపంచాయతీలో నిన్నటి దినము 29 -4 -26 గ్రామంలో జరుగుతున్న మేజర్ హుసేనాపురం గ్రామంలో జరుగుతున్న మేజర్ కెనాల్ వర్క్ ఐడి 391891 ఇందులో 118 మంది శ్రామికులు పనిచేయుచున్నారు, అందులో అమినాబి శ్రామికురాలు జాబ్ కార్డ్ నెంబర్ 11258 52 సంవత్సరాలు వడదెబ్బకు గురి అయ్యి రాత్రి మరణించినది, గురువారం రోజున,హుసేనాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి అయినటువంటి కృష్ణమూర్తి ఉపాధి హామీ అడిషనల్ ప్రోగ్రాం అధికారి ఫీల్డ్ అసిస్టెంట్ మృతి చెందినటువంటి ఉపాధి శ్రామికురాలి ఇంటి దగ్గరకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగినది

## పది ఫలితాల్లో ప్రతిభ చాటిన శకునాల జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల విద్యార్థులు

**557, 527, 521 మార్కులతో పాటు 8 మందికి 500కు పై గా మార్కులు**



Kanugala Pujitha
H. No : 2621110954
Marks : 557

Kuruva Madhavi
H. No : 2621111238
Marks : 527

Kanugala Prasanna Ran
H. No : 2621111214
Marks : 521

**ఓర్వకల్ ప్రతినిధి, ఏప్రిల్ 30, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్ మండల పరిధిలోని శకునాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు 10 ఫలితాల్లో ప్రతిభ చాటినారు. 83% ఉత్తీర్ణతతో పాటు 500 కు పైగా మార్కులను ఎనిమిది మంది విద్యార్థులు సాధించారు. అందులో కానుగల పూజిత 557 మార్కులతో పాఠశాల టాపర్గా నిలిచారు. కురువ మాధవి 527 మార్కులతో టాప్ 2 లో నిలువగా కానుగల ప్రసన్న రాణి 521 మార్కులతో టాప్ 3 స్థానాన్ని సాధించారు. ఇందులో ఉన్న టాప్ టు టాప్ త్రీ బాలికలు రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ కబడ్డీ, (క్యాంప్ )రగ్బీ పోటీల్లో పాల్గొనడం విశేషం. ఇంతే కాకుండా 8 మంది విద్యార్థులు500 పైగా మార్కులను..400కు పైగా 14 మంది విద్యార్థులు సాధించారు. ఇంగ్లీషు హిందీ సబ్జెక్టులో 100% ఉత్తీర్ణత సాధించగా గణితం తెలుగులో 92 శాతాన్ని సైన్సులో 90 శాతంని సోషల్ లో 88 శాతాశీ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు ప్రభుత్వ పాఠశాలలు ఏమాత్రం తీసిపోవని.. 10 ఫలితాల్లో మరోసారి శకునాల విద్యార్థులు రుజువు చేశారని గ్రామస్తులు, పాఠశాల కమిటీ చైర్మన్ మాధవ్,గ్రామ పెద్దలు ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థుల ఉత్తీర్ణత పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయిని కమతం సునిత సంతోషం వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయుల పని తీరుపై సంతృప్తి వ్యక్తపరిచారు. విద్యార్థుల విజయం ప్రతి ఉపాధ్యాయుల సమిష్టి కృషి ఫలితమేనని ఆమె తెలిపారు

## హత్యకు గురైన వడ్డే మనోజ్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు పాణ్యం మాజీ ఎమ్మెల్యేకాటసాని రామభూపాల్ రెడ్డి






**ఓర్వకల్లు ప్రతినిధి, ఏప్రిల్ 30,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లా, ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో ఈ నెల 23వ తేదీన దారుణ హత్యకు గురైన వడ్డే మనోజ్ కుమార్ చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు పాణ్యం మాజీ ఎమ్మెల్యేకాటసాని రామభూపాల్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఈ ఘటనలో నిందితులపై కఠిన చర్యలు తీసుకుని, కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మీదివేముల ప్రభాకర్ రెడ్డి,ఉయ్యాలవాడ గ్రామ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, రామిరెడ్డి, పల్లె మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మాదన్న, నాగరాజు , ఎం శివశంకర్ రెడ్డి , డీలర్ నారాయణ, వెంకటరాముడు, గాజుల లక్ష్మీనారాయణ, బోయ సుబ్బరాయుడు, తలారి శివకుమార్ మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి ఫలితాలలో భాష్యం విద్యార్థుల విజయకేతనం



**అనంతపురం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 30,(రిపబ్లిక్ న్యూస్ ):**
పదవ తరగతి ఫలితాల్లో అనంతపురం హౌసింగ్‌బోర్డు ప్రాంతంలోని భాష్యం పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజయకేతనం ఎగురవేశారు. తాజాగా విడుదలైన ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచారు. సాయి చేతన్ 589 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, శ్రీనందిని 585, హరి చరణ్, సంజయ్ సాహుల్ తలో 576, వైష్ణవి రెడ్డి, బవేష్ తలో 575, మధిహ 570, సుదీక్ష 569, గురు కృష్ణ 560 మార్కులు సాధించి పాఠశాల కీర్తిని పెంచారు. మొత్తం పదిమంది విద్యార్థులు 580కు పైగా మార్కులు సాధించగా, 20 మంది 550కు పైగా, 31 మంది 500కు పైగా మార్కులు సాధించడం విశేషం. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ భాష్యం యాజమాన్యం అందించిన నాణ్యమైన స్టడీ మెటీరియల్, ఉపాధ్యాయుల సమర్థ బోధన వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు నిర్వహించిన ప్రత్యేక స్టడీ అవర్స్, వ్యక్తిగత శ్రద్ధ వల్లే ఈ విజయమని అభిప్రాయపడ్డారు.
ఈ సందర్భంగా భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్‌రామ్, జిల్లా జెడ్ఈఓ రవివర్మ, ప్రిన్సిపాల్ బాలకృష్ణ తదితరులు విద్యార్థులను అభినందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించారు.

## పది ఫలితాల్లో సోమయాజుల పల్లె విద్యార్థుల ప్రతిభ

**554, 536, 523,516.. మార్కులతో పాటు**

**91 % విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి ఓర్వకల్లు మండలంలో గుర్తింపు**





**ఓర్వకల్లు ప్రతినిధి, ఏప్రిల్ 30,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్ మండల పరిధిలోని సోమయాజుల పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు 10 ఫలితాల్లో ప్రతిభ చాటినారు. 91% ఉత్తీర్ణతతో పాటు 500 కు పైగా మార్కులను ఐదుగురు మంది విద్యార్థులు సాధించారు. అందులో చాకలి నందిని 554 మార్కులతో పాఠశాల టాపర్గా నిలిచారు. ధనుంజయ 536 మార్కులతో టాప్ 2 లో నిలువగా కుమ్మరి సుధారాణి 526, మార్కులతో టాప్ 3 స్థానాన్ని సాధించారు. ఇందులో ఉన్న టాప్ విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో కూడా పాల్గొని ప్రతిభను చాటారు ఇంతే కాకుండా 15 మంది విద్యార్థులు .400కు పైగా 8 ఫస్ట్ క్లాస్ మార్కులతో పాస్ కావడం జరిగింది.ఇంగ్లీషు,హిందీ, సోషల్ సబ్జెక్టులో 100% ఉత్తీర్ణత సాధించగా గణితం తెలుగులో 97 శాతాన్ని సైన్సులో 90 శాతంని విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు ప్రభుత్వ పాఠశాలలు ఏమాత్రం తీసిపోవని.. 10 ఫలితాల్లో మరోసారి సోమయాజుల పల్లె విద్యార్థులు రుజువు చేశారని గ్రామస్తులు, పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీనివాసులు,గ్రామ పెద్దలు, పాఠశాల ప్రధానోపాధిరాలు లిల్లీ పుష్కరాణి విద్యార్థిని విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థుల ఉత్తీర్ణత పట్ల పాఠశాల ఉపాధ్యాయుల పని తీరుపై సంతృప్తి వ్యక్తపరిచారు. విద్యార్థుల విజయం ప్రతి ఉపాధ్యాయుల సమిష్టి కృషి ఫలితమేనని ఆమె తెలిపారు

## 585 మార్కులతో యర్రం చరిత స్కూల్ ఫస్ట్



**నంద్యాల, ఏప్రిల్ 30, (రిపబ్లిక్ న్యూస్):**పట్టణంలోని పిరమిడ్ పాఠశాలలో విద్యను అభ్యసంచిన యర్రం చరిత గురువారం వచ్చి పదవ తరగతిలో ఫలితాల్లో 585 మార్కులతో స్కూల్ ఫస్ట్ వచ్చిన్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు. అత్యధిక మార్కులు సాధించి పాఠశాల మొదటి స్థానంలో నిలిచిన యర్రం చరితను పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యయులు, ఉపాధ్యయులు ఎంతగానో అభినంధించడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## సచివాలయం నన్నూరు 1 లో, 2లో జిల్లా స్వర్ణ గ్రామాధికారి ఆకస్మిక తనిఖీ





**ఓర్వకల్ ప్రతినిధి, ఏప్రిల్ 30,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వ కల్ మండలం నన్నూరు గ్రామపంచాయతీ పరిధిలో గల నన్నూరు ,1, నన్నూరు ,2, సచివాలయాలను జిల్లా స్వర్ణ గ్రామాధికారి టీవీ భాస్కర్ నాయుడు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగినది. సచివాలయ సిబ్బంది అందరూ కార్యాలయ పనివేళలో హాజరై, ప్రజలకు సేవలు అందించాలని, ప్రభుత్వం ఆదేశాల మేరకు చేపట్టబడుచున్న ఆయా రకాల సర్వేలను కాల పరిమితిలోగా పూర్తి చేయవలెనని, స్వర్ణ గ్రామ కార్యాలయా నికి వచ్చిన ప్రతి ఒక్క సిటిజెన్ కి వారు ఏ పని నిమిత్తం వచ్చారు, వారి అవసరాన్ని గుర్తించే ఆయా రకాల సేవలు అందించడం,మర్యాదగా మాట్లాడటం, సదరు సేవకు సంబంధించి ప్రభుత్వ నిర్దేశించిన రుసుమును మాత్రమే వారి నుండి వసూలు చేయడం పై సిబ్బందికి సూచనలు జారీ చేస్తూ స్వర్ణ గ్రామ వ్యవస్థ పై ప్రజలతో ఐ వి ఆర్ ఎస్ కాల్స్ ద్వారా తీసుకున్న అభిప్రాయము మీ యొక్క సచివాలయం యొక్క సిబ్బందిపై పాజిటివ్గా ఉండే విధంగా ప్రవర్తించవలెనని తెలియజేయడం జరిగినది. అలాగే నన్ను వన్ సచివాలయ పరిధిలో నిర్వహించిన ఆధార్ సెంటర్ ని తనిఖీ చేసి ప్రభుత్వము ఆధార్ కిట్టు ద్వారా ప్రజలకు ఎ రకాల సేవలను అందిస్తున్నారు విచారించి , ఆధార్ సేవల పై ప్రజలనుండి అభిప్రాయం సేకరించడం జరిగినది ఈ పర్యటనలో మండల స్వర్ణ గ్రామ అధికారి సుధీర్, పంచాయతీ అభివృద్ధి అధికారి బషీరున్ బీ మరియు నన్నూరు1,&2 సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది



## 10వ తరగతి ఫలితాలలో పాములపాడు శ్రీవివేకానంద విద్యా విహార్ హైస్కూల్ కు అఖండ విజయం

**-100% ఉత్తీర్ణతతో11మంది విద్యార్తులకు 510 నుండి 582 మార్కులు:-ఆర్.ఎస్.ఆర్.గోపాల్ (కరస్పాండెంట్)**

**-డిస్టింక్షన్ సాధించి అద్భుత ప్రతిభను కనబరిచిన పాములపాడు ఎస్.అయాజ్ అలీ కి 582 మార్కులు**

**పాములపాడు ఏప్రిల్-30 రిపబ్లిక్ న్యూస్:-**
నంద్యాల జిల్లా, మండల కేంద్రమైన పాములపాడులో ఉన్న శ్రీ వివేకానంద విద్యావిహార్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల 10వ తరగతి ఫలితాల్లో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన 2025-26 విద్యా సంవత్సరం ఎస్.ఎస్.సి ఫలితాల్లో ఈ పాఠశాల 100% ఉత్తీర్ణత సాధించి ప్రత్యేక గుర్తింపు పొందడం జరిగింది.
ఈ ఫలితాల్లో మొత్తం-11 మంది విద్యార్థులు 510 నుంచి 582 మార్కులు సాధించి డిస్టింక్షన్‌లో ఉత్తీర్ణులయ్యారు. వారిలో
సయ్యద్.మహమ్మద్ అయాజ్ అలీ కు(582/600) మార్కులు సాధించగా,
షేక్.అనీషా (570)మార్కులు,
ఎం.ఉమాశ్రీ(563)మార్కులు,
బి.రంగనాయకులు(556) మార్కులు,
టి.భరత్(555)మార్కులు,
జేఎల్ఎస్.చరిత(536)మార్కులు,
బి.శృతి(522)మార్కులు,
ఎస్.సుహాన(521)మార్కులు,






పి.విష్ణువర్ధన్(521) మార్కులు,
పి.సంత్ కుమార్(520)మార్కులు,
ఈ.గీతిక(510) మార్కులు వచ్చాయనీ, ఇతర విద్యార్థులు కూడా మంచి మార్కులతో ఉత్తీర్ణులై పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తెచ్చారన్నారు. ముఖ్యంగా ఎం.కార్తీక్ (466)మార్కులు, ఏ.సౌమ్య(424)మార్కులు కూడా మంచి ప్రదర్శన కనబరిచారు.
ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఆర్.ఎస్.ఆర్. గోపాల్ విద్యార్థులను అభినందిస్తూ "ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల క్రమశిక్షణ మరియు తల్లిదండ్రుల సహకారంతో ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు.
గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఈ పాఠశాల సాధించిన ఈ విజయంతో, అక్కడి విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వచ్చిందని, సరైన మార్గదర్శకత్వం ఉంటే గ్రామీణ విద్యార్థులు కూడా అగ్రస్థానాలు సాధించగలరని ఈ ఫలితాలు నిరూపించాయన్నారు. ఈ సందర్భంగా శ్రీ వివేకానంద విద్యా విహార్ హైస్కూల్ కరెస్పాండంట్ ఆర్ ఎస్ ఆర్. గోపాల్, అకాడమిక్ డైరెక్టర్ రాయపాటి.దేవిక ఉపాధ్యాయులు సురేంద్ర, హాబివుల్లా, నారాయణ ఆచారి, రామస్వామి, విజయ్ కుమార్, బాలకృష్ణమ్మ, షాజహాన్, జయలక్ష్మి, చంద్రకళ, నసీమ, రాణి, మైటీ ప్రియా, పుష్ప, శ్రీలక్ష్మి, గాయత్రి, స్కూల్ సిబ్బంది అభినందించారు.

## రైతు బజార్లలో ప్రాథమిక సౌకర్యాలు తప్పనిసరి

**శానిటేషన్, టాయిలెట్లు, =ూ నీటి సదుపాయాలు మెరుగుపర్చాలి రైతులకే స్టాళ్లు కేటాయించాలి**


**దళారులకు చోటు ఇవ్వొద్దని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 30)**
జిల్లాలోని అన్ని రైతు బజార్లలో ఖచ్చితంగా ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మార్కెట్ యార్డ్ అధికారులను ఆదేశించారు. రైతులకు అనుకూలంగా మార్కెట్ వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.
గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో రైతు బజార్లలో మౌలిక సదుపాయాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌తో కలిసి మార్కెటింగ్ అధికారులతో చర్చించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్కెట్ యార్డులన్నింటిలో శానిటేషన్ వ్యవస్థను మెరుగుపరచాలని, ఎక్కడైనా మౌలిక సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు, ముఖ్యంగా రైతులకు మేలు జరిగే విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు.
రైతు బజార్లలో టాయిలెట్లు, ఆర్ ఓ వాటర్ ప్లాంట్లు, సీసీ కెమెరాలు అన్ని సమర్థవంతంగా పనిచేయాలని తెలిపారు. రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.
రైతు బజార్లలో స్టాళ్లు కేవలం రైతులకు మాత్రమే కేటాయించాలని, హోల్‌సేల్ కొనుగోలు చేసే దళారులకు చోటు ఇవ్వడం అనవసరమని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. అవసరమైతే పోలీసు సహాయం తీసుకుని నియమాలను కఠినంగా అమలు చేయాలని సూచించారు.
అలాగే రైతు బజార్లలో స్థలం కొరత సమస్యపై దృష్టి సారించి, మంజూరైన విస్తరణ పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# సులువాయి గ్రామంలో ఘనంగా వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట

## ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బుసినే వీరుపాక్షి





**చిప్పగిరి, ఏప్రిల్ ,30,( రిపబ్లిక్ న్యూస్)**
సులువాయి గ్రామంలో ఘనంగా వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట గురువారం ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ఆవిష్కరించడం జరిగింది, ఈ సందర్భంగా ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మాట్లాడుతూ ఈరోజు మహర్షి శ్రీ వాల్మీకి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందని, రాష్ట్రంలో మన రాయలసీమలో ముఖ్యంగా మన జిల్లా పశ్చిమ ప్రాంతంలో వాల్మీకులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడంలో ఇంక వెనుకబడి ఉన్నారని, చదువులోనూ, సంస్కృతిలోనూ,, సామాజికపరంగానూ అభివృద్ధి సాధించాలని, ముఖ్యంగా వాల్మీకులను ౩ా జాబితాలోకి చేర్చాలని,ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి చట్టబద్ధత తీసుకురావాలని,మన పక్కన ఉన్న కర్ణాటక రాష్ట్రంలో వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చినందుకు వాల్మీకులు విద్యారంగంలో రాజకీయ రంగంలో ఎంతో అభివృద్ధి సాధించ గలిగారని,అలాగే మన రాష్ట్రంలో కూడా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చి వాల్మీకుల యొక్క అభివృద్ధికి తోడ్పడాలని ఆశిస్తున్నాను, ఇందుకోసం నా వంతు ప్రయత్నం కూడా చేస్తున్నాను అని,ప్రధాని మోడీ గతంలో కర్నూలు పర్యటనలో భాగంగా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని హామీ ఇవ్వడం కూడా జరిగిందని,
వాల్మీకి మహర్షి యొక్క ఆశీస్సులతో వాల్మీకి సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని సుఖ సంతోషాలతో జీవించాలని ఆశిస్తున్నాను అని తెలిపారు, వాల్మీకి నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే బుసినే వీరుపాక్షి వాల్మీకి మహర్షి విగ్రహానికి 50 వేలు విరాళంగా ఇచ్చారని, మరియు విగ్రహ ప్రతిష్టకు వచ్చినందుకు కృతజ్ఞతలు అని గ్రామ ప్రజలు తెలిపారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వాల్మీకి నాయకులు, ఎస్టీ సాధన కమిటీ సభ్యులు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

## బస్‌స్టాప్‌లు, రెడ్ జోన్‌లపై ఫోకస్ శాఖల సమన్వయానికి కమిషనర్ పిలుపు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 30)**
నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. ఈ మేరకు వెంకటరమణ కాలనీలోని నగరపాలక కార్యాలయంలో నగరపాలక సంస్థ, ట్రాఫిక్ పోలీస్, ఏపీఎస్ఆర్టీసీ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.
కమిషనర్ మాట్లాడుతూ, నగరంలోని ప్రధాన రహదారులు మరియు రద్దీ ప్రాంతాల్లో ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం కోసం కొత్త బస్‌స్టాప్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తున్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ సరైన బస్‌స్టాప్ సౌకర్యాలు కల్పించేందుకు రవాణా



శాఖ సహకారం కీలకమని పేర్కొన్నారు.
ఇక ట్రాఫిక్‌కు ప్రధాన అడ్డంకిగా మారుతున్న వీధి వ్యాపారాలపై కూడా దృష్టి సారించినట్లు తెలిపారు. ముఖ్యంగా రెడ్ జోన్‌లలో అక్రమంగా వ్యాపారం నిర్వహించే వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి నియంత్రణ చర్యలు తీసుకుంటామని చెప్పారు. రహదారులపై ఆక్రమణలు తగ్గిస్తే ట్రాఫిక్ సాఫీగా సాగడమే కాకుండా ప్రజలకు ఇబ్బందులు కూడా తగ్గుతాయని అన్నారు.
అదేవిధంగా ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్ల వద్ద పరిస్థితులను పరిశీలించి అవసరమైన మార్పులు చేయాలని సూచించారు. ట్రాఫిక్ నిర్వహణలో ఆధునిక పద్ధతులు అమలు చేయడంతో పాటు సమయానుకూలంగా మార్పులు చేపట్టాలని ట్రాఫిక్ పోలీస్ అధికారులను ఆదేశించారు.
ప్రజల సౌకర్యం, నగర సౌందర్యం, రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో ఎస్ఈ రమణమూర్తి, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ హరి, ఇంచార్జి సిటీ ప్లానర్ వై. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# గార్బేజ్ పాయింట్లపై ప్రత్యేక నిఘా

## నగరాన్ని గార్బేజ్ ఫ్రీగా తీర్చిదిద్దాలి -తాగునీటి నాణ్యత పరీక్షలు తప్పనిసరి
## - ప్రజా అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోవాలి : కమిషనర్ చల్లా ఓబులేసు





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 30)**
నగరాన్ని పూర్తిస్థాయిలో గార్బేజ్ ఫ్రీ సిటీగా మార్చేందుకు పారిశుద్ధ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా పనిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. గురువారం ఆయన వెంకటరమణ కాలనీ, అమీర్ హైదర్ నగర్, సంకల్ బాగ్, ప్రకాష్ నగర్, ధర్మపేట, నర్సింగరావు పేట తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను స్వయంగా పరిశీలించారు.నగరంలో గార్బేజ్ పాయింట్లు పూర్తిగా లేకుండా చేయాలని, వాటిపై నిరంతర నిఘా ఉంచాలని ఆయన ఆదేశించారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా చెత్త వేస్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు సమయాన్ని వృథా చేయకుండా ఇంటింటి చెత్త సేకరణ, రహదారుల శుభ్రత, వ్యర్థాల తొలగింపు పనులను సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు.
ఇదే సందర్భంగా వన్ టౌన్ ప్రాంతంలో తాగునీటి నాణ్యతను కమిషనర్ పరిశీలించారు. ప్రతి సచివాలయ పరిధిలో అమినిటీస్ కార్యదర్శి, తాగునీటి విభాగ సిబ్బంది కలిసి ప్రతిరోజూ కనీసం 100 ఇళ్లలో నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించడం ప్రాధాన్యతగా తీసుకోవాలని తెలిపారు.

**ఇంజనీరింగ్ అధికారులపై అసహనం**

వెంకటరమణ కాలనీలోని ప్రేమనగర్ ప్రాంతంలో అపార్ట్మెంట్ ప్రవేశ మార్గం కంటే ఎత్తుగా సీసీ రహదారి నిర్మాణం జరగడం వల్ల స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కమిషనర్ దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన ఇంజనీరింగ్ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు.
ప్రజల అవసరాలు, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు రూపొందించాలని, భవిష్యత్తులో ఇలాంటి లోపాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇకపై మౌలిక సదుపాయాల పనుల్లో ప్రజల అభిప్రాయాలు, సూచనలు తప్పనిసరిగా పరిగణలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ పవన్ కుమార్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు మునిస్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజాస్వామ్య బలోపేతానికి కీలక వేదిక

## రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ సమావేశం విజయవంతం

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 30)**
జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ సమావేశం గ్రామీణ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే దిశగా కీలక ముందడుగుగా నిలిచిందని రాష్ట్ర కన్వీనర్ గంట వినయ్ నాయుడు పేర్కొన్నారు.
శుక్రవారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి జాతీయ అబ్జర్వర్ విజయ్ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. క్రాంతి నాయుడు అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భారతదేశంలో స్థానిక స్వయం పాలనకు పునాది అయిన 73వ రాజ్యాంగ సవరణ భావజాలాన్ని ప్రజల్లో విస్తరించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో సమర్థవంతమైన నాయకత్వాన్ని పెంపొందించడం, యువత మరియు ప్రతిభావంతులైన నాయకులను గుర్తించి అవకాశాలు కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వివరించారు.
మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ప్రతిపాదించిన పంచాయతీ రాజ్ సిద్ధాంతం గ్రామ స్వరాజ్య సాధనకు




మార్గదర్శకమని, ప్రజల పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.
అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయడంలో ముఖ్య పాత్ర పోషించనుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహించబడినట్లు తెలిపారు.
గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను లోతుగా అర్థం చేసుకుని బాధ్యతాయుతమైన, ప్రజాకేంద్రీకృత నాయకత్వాన్ని ముందుకు తీసుకురావడమే లక్ష్యమని నాయకులు స్పష్టం చేశారు. ఈ సమావేశం గ్రామస్థాయి పాలనలో పారదర్శకత, బాధ్యత, సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించే వేదికగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.
అనంతరం డీసీసీ అధ్యక్షుడు క్రాంతి నాయుడు మాట్లాడుతూ, రాష్ట్రంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జిల్లా కమిటీలను బలోపేతం చేసి కాంగ్రెస్ అభ్యర్థులను విజయవంతం చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ రాష్ట్ర కో-కన్వీనర్ వెంకట్ అప్పారావు, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని భాష, వివిధ నియోజకవర్గాల కోఆర్డినేటర్లు, మహిళా కాంగ్రెస్, ఎస్సీ, ఓబీసీ, మైనార్టీ విభాగాల నాయకులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# చిప్పగిరి ఫాతిమా ఇంగ్లీష్ మీడియం స్కూల్ 10 వ తరగతి ఫలితాల్లో 91% ఉత్తీర్ణత

## హెడ్మాస్టర్ సిస్టర్ లూసి, కరస్పాండెంట్ సిస్టర్ రోషమ్మ


మంగలి భీమేష్ 589/600
ఏరూరు గ్రామము


కే. గాది లింగ575/600
సంఘాల గ్రామము


కే. తేజస్విని 565/600
కుందన గుర్తి గ్రామము

**చిప్పగిరి, ఏప్రిల్, 30,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి ఫాతిమా ఇంగ్లీష్ స్కూల్ నందు గురువారం పదవ తరగతి ఫలితాలు 91% ఉత్తీర్ణత సాధించారని హెడ్మాస్టర్ లూసీ, కరస్పాండెంట్ సిస్టర్ రోషమ్మ తెలిపారు, విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉత్తీర్ణత సాధించిన ప్రతి విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు, మంగలి భీమేష్ ఏరూరు గ్రామానికి చెందిన అబ్బాయి అని పేద కుటుంబంలో జన్మించాడని అబ్బాయికి 589 మార్కులు సాధించారని, అదేవిధంగా కే గాదలింగ 575 మార్కులు తేజస్విని 565 మార్కులు సాధించారని, మొత్తం స్కూల్ నందు 36 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 33 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని అనగా 91.67% ఉత్తీర్ణత సాధించారని తెలిపారు, అదేవిధంగా ఉపాధ్యాయులు నాగరాజు, నరేష్, మధుసుదన్, హసీనా ,ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.


# పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చాటిన మహమ్మద్ జువేరియా

## మార్కులు-591/600 విద్యార్థి



**బేతంచెర్ల ప్రతినిధి, ఏప్రిల్ 30,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
బేతంచెర్ల ఎంపీడీఓ కార్యాలయం లో విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవో ఫజల్ రహమాన్, బేతంచర్ల మెడికల్ ఆఫీసర్ తస్లీమా కుమార్తె మహమ్మద్ జువే రియా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చినట్లు ఎంపీడీవో గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ.పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 591/600 మార్కులు వచ్చాయని అందుకుగాను ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది , తల్లిదండ్రులు ఆమెకు అభినందనలు తెలిపారు. ముఖ్యంగా ఆమె కలెక్టర్ ఉద్యోగం సాధించడమే ప్రధాన ధ్యేయమని ఆయన అన్నారు.

# పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కేజీబీవీ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**బేతంచెర్ల ప్రతినిధి ,ఏప్రిల్ 30,(ప్రజారిపబ్లిక్ న్యూస్)** బేతంచర్ల పట్టణ సమీపంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలోని విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపల్ అబిదా బేగం గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ... అమృత 549 /600, అనూష 540/600, మధులత 508/600, సౌమ్య రాణి 502/600 మార్కులు సాధించారని మొత్తం 95 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ , ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు

# పాత్రికేయ కుటుంబంలో ఆణిముత్యం

## ...పదవతరగతిలో 591 మార్కులు సాధించిన బి. యశస్విని.



**నంద్యాల ఏప్రిల్ 30 (రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల పట్టణంలో పనిచేస్తున్న సీనియర్ పాత్రికేయుడు ఆర్కే న్యూస్ ,అక్షరం,సాక్ష్యం ఎడిటర్ బి.శివరామ కృష్ణ కూతురు బి యశస్విని ఈ రోజు వెలువడిన పదవతరగతి ఫలితాల్లో 600 మార్కులకు 591 సాధించింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితంలో ఎన్ని కష్టాలు పడి తనలా కాకుండా పిల్లలకు మంచి భవిషత్తు ఉండాలని చిన్నప్పటి నుంచి వారికి చదువు పై మక్కువ కలిగించే విధంగా చేసేవాడిని అన్నారు.నా కూతురు చిన్న తనం నుంచే మంచి చదువు చదువుకుంటే ఉన్నత స్థాయికి వెళ్లవచ్చని ఎన్నో కార్యక్రమాల్లో చూసి ఇష్టపడి చదివి అనుకున్న మార్కులు సాధించిందన్నారు.ప్రధానంగా గెలివి పాఠశాలలో యాజమాన్యం,ఉపాధ్యులు మంచి సహకారం అందించడంతో ఈ విజయం సాధించిందన్నారు.మా తల్లిదండ్రుల సహకారం,పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయుల సహకారంతో మంచి మార్కులు సాధించానని విద్యార్థిని బి.యశస్విని పేర్కొన్నారు.అందరికీ పేరు,పేరు న ధన్యవాదాలు తెలిపారు.

# ఎస్ఎస్సి ....2026 ఫలితాలలో గురురాజా విద్యార్థుల ప్రతిభ






**నంద్యాల ఏప్రిల్ 30 (రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీ నందుగల శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం నందు ఎస్ ఎస్ సి 2026 ఫలితాలలో కే .సాహితి దుర్గ 595.. ఏ .గగన్ సాత్విక్ 593,ఎన్.శ్రావణి 593, పి.దీక్ష రెడ్డి 592 , ఏ. వి .జీ కార్తీక్ రెడ్డి 591, వి.సనాతన్ రెడ్డి 590, ఏ భాను ప్రకాష్ రెడ్డి 590, డి.పావని 590, పి గౌతమ్ కుమార్ రెడ్డి 590 ... 590 మార్కులు పైగా 9మంది విద్యార్థులు 550 పైగా 116 మంది విద్యార్థులు 500 పైగా 250 మంది విద్యార్థులు ప్రతి ఇద్దరిలో ఒకరికి 500 మార్కులు సాధించినట్లుగా స్కూల్ డైరెక్టర్ పి.షేక్షావలి రెడ్డి తెలిపారు. సందర్భంగా విజేతలకు అభినందనలు తెలిపారు.

# తిరుపతిలో జరిగిన నాట్య ప్రదర్శనలో ప్రతిభను కనబరిచిన మెదక్ పట్టణ విద్యార్థినులు




**మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

మెదక్ పట్టణానికి చెందిన విద్యార్థినిలు శ్రీ తాళ్లపాక అన్నమాచార్య జయంతి ఉత్సవాలలో భాగంగా మెదక్ పట్టడానికి చెందిన నటరాజ కళాతోరణం విద్యార్థులు వే ఫౌండేషన్ పైడి వెంకయ్య గారి ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహించ తలపెట్టిన కార్యక్రమంలో వారి యొక్క నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రతిభనుచాటుకున్నారు ఇదే సందర్భంగా వే ఫౌండేషన్ వారు నటరాజ కళాతోరణం గురువుగారిని నాట్య ప్రదర్శన చేసిన విద్యార్థులను సత్కరించి అభినందనలు తెలిపారు

## ప్రమాదవశాత్తు నిప్పంటుకుని మొక్కజొన్న పంట దగ్ధం

**మల్లాపూర్ ఏప్రిల్ 30 (రిపబ్లిక్ న్యూస్)**

మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామంలో కలసాని రాజన్న అనే రైతుకు చెందిన మొక్క జొన్న చేను ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దగ్ధం అయింది. ఎకరంకు పైగా పంట కాలిపోగా సుమారు ఒకలక్ష మేరకు పంట నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు వాపోయాడు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని అధికారులకు విన్నవించారు. సమాచారం అందుకున్న వి.ఎ.ఓ వంశీకృష్ణ దగ్ధమైన మొక్కజొన్న చేనును పరిశీలించారు.





## పదిలో మెరిసిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని లూసి

**అనంతపురం / కంబదూరు ఎడ్యుకేషన్, ఏప్రిల్ 30, (రిపబ్లిక్ న్యూస్):**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని వడ్డే లూసి పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అనంతపురం జిల్లా కంబదూరు మండలంలోని కొత్త మిద్దెల గ్రామానికి చెందిన విద్యార్థిని పల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి ఉత్తమ ఫలితాలు సాధించింది. పట్టుదలతో కష్టపడి చదివితే ప్రభుత్వ పాఠశాలల్లోనూ మెరుగైన ఫలితాలు సాధించవచ్చని వడ్డే లూసి నిరూపించింది. గురువారం వెలువడిన 10వ తరగతి పరీక్షల్లో 529 /600 మార్కులు సాధించి ఫస్ట్ డివిజన్‌లో ఉత్తీర్ణత సాధించి అందరి ప్రశంసలు అందుకుంది.లూసి తండ్రి వడ్డే పెద్దన్న, తల్లి వరలక్ష్మి తమ కూతురు సాధించిన విజయంపై ఆనందం వ్యక్తం చేశారు. "ప్రభుత్వ పాఠశాలలో చదివిన కష్టం ఎప్పుడూ వృథా కాదుడ ఫలితం మార్కుల రూపంలో మెరిసిపోతుంది" అంటూ ఆమెను అభినందించారు.



లూసి (529 /600)

**8 నుంచి 10వ తరగతి వరకు సెయింట్ మేరీ స్కూల్**

లూసి విద్యాభ్యాసం పూర్తిగా ప్రభుత్వ, తెలుగు మీడియం పాఠశాలలలోనే సాగింది. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఎమ్ పి పి స్కూల్‌లో, 6వ7వ తరగతులు జెడ్ పి ఎస్ హెచ్ పల్లూరులో, 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు సెయింట్ మేరీ గర్ల్స్ తెలుగు మీడియం స్కూల్‌లో చదివింది. ప్రిన్సిపాల్ వినీల సిస్టర్ మార్గదర్శకత్వంలో కృషి చేసి ఈ ఫలితాన్ని అందుకుంది.గ్రామీణ నేపథ్యంలోనూ లక్ష్యసాధనకు కృషి చేస్తే విజయం సాధ్యమేనని లూసి నిరూపించింది. ఆమె భవిష్యత్తులో ఉన్నత విద్యలో మరింత ప్రతిభ చూపాలని ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు ఆకాంక్షిస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మెరిసిన పేదింటి ఆణిముత్యం

### పట్టణంలో తొలి స్థానం సాధించిన ఉడుముల చంద్రిక

**శ్రీ సత్య సాయి / ధర్మవరం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 30, (రిపబ్లిక్ న్యూస్):**



ధర్మవరం పట్టణంలోని కొత్తపేట మున్సిపల్ బాలికల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న తొగట వీర క్షత్రియ విద్యార్థిని ఉడుముల చంద్రిక పట్టణంలోనే మొదటి స్థానం సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచింది. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా నాణ్యమైన విద్య అందుతున్నదని నిరూపిస్తూ ఆమె 592 / 600 మార్కులు సాధించింది. పేదింటి ఆణిముత్యంగా ఎదిగి కష్టపడి చదివి ఈ ఘనత సాధించిన చంద్రికను పలువురు అభినందించారు. విద్యార్థిని తల్లిదండ్రులను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు శీలా విజయకుమార్,ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు న్యాయవాది ఇడపబత్తిని ప్రసాద్, పి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర, పి ఆర్ ఎస్ వై ఎఫ్ విద్యార్థి జిల్లా కార్యదర్శి సాయినాథ్ రెడ్డి, బీసీ విద్యార్థి సంఘం నాయకుడు అమర్నాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్ , ఎం ఈ ఓ గోపాల్ నాయక్ , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మనిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 30 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

తన సొంత గ్రామమైన గంగోజిపేట్ తలారి మానెమ్మ బాల్ రాజు గార్ల ద్వితీయ పుత్రుడు నరేష్ శైలజ గార్ల వివాహ కార్యక్రమనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి నిండు నూరేళ్లు చల్లగా కుటుంబంలో అందరితో కలిసి మెలిసి ఉండాలని ఆశీర్వదించారు

# కర్నూలు జిల్లాలో కేజీబీవీల ఘన విజయం - 82.55% ఉత్తీర్ణత

**మంత్రాలయం కేజీబీవీ విద్యార్థిని దీపికకు 569 మార్కులు , తుగ్గలి జ్యోత్స్నకు 560 మార్కులు**

**క్రిష్ణగిరి కేజీబీవీలో 100% ఫలితాలు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 30)**

కర్నూలు జిల్లాలోని మొత్తం 26 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీలు) 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి ఫలితాలలో మంచి ప్రతిభ కనబర్చాయి. జిల్లాలో మొత్తం 82.55 శాతం ఉత్తీర్ణత నమోదు కావడం విశేషం.



హెచ్. దీపిక 569



కే. జ్యోత్స్న 560

ఇందులో భాగంగా మంత్రాలయం కేజీబీవీకి చెందిన హెచ్. దీపిక 569 మార్కులు సాధించి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినిగా నిలిచింది. అలాగే తుగ్గలి కేజీబీవీలో చదువుతున్న కే. జ్యోత్స్న 560 మార్కులు సాధించి ప్రతిభ కనబర్చింది.అదేవిధంగా క్రిష్ణగిరి కేజీబీవీ 100 శాతం ఉత్తీర్ణత సాధించడం ద్వారా ప్రత్యేక గుర్తింపు పొందింది.ఈ సందర్భంగా సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త ఎన్.బి. లోకరాజు మాట్లాడుతూ, బాలికల విద్యాభివృద్ధికి కేజీబీవీలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని, విద్యార్థినుల కృషి మరియు ఉపాధ్యాయుల అంకితభావం వల్ల ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు.

## కేశవ మెమోరియల్ స్కూల్ విద్యార్థుల ఘన విజయం

**పదో తరగతి ఫలితాల్లో మెరిసిన విద్యార్థులు**

**హారికకు 591 మార్కులు, పలువురికి 550 పైగా స్కోర్లు**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 30)**

కర్నూలు నగరంలోని బుధవారం పేటలో కేశవ మెమోరియల్ స్కూల్ విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచి ఘన విజయాన్ని నమోదు చేశారు. ఈ ఫలితాలు స్థానికంగా ఆనందోత్సాహాలను నింపాయి.పాఠశాలకు చెందిన విద్యార్థిని హారిక 600లో 591 మార్కులు సాధించి అద్భుత ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకుంది. ఆమె విజయంతో పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. ఇదే తరహాలో మరో పదిమంది విద్యార్థులు 550కి పైగా మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థుల విజయంపై పాఠశాల కరస్పాండెంట్ గుర్రప్ప, కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయ బృందం ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వమే ఈ విజయానికి కారణమని వారు పేర్కొన్నారు.

విజేతలైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించింది.

## పదవ తరగతి పరీక్షలలో సత్తా చాటిన జయశ్రీ



**పెద్దవడుగూరు ఏప్రిల్ 30( రిపబ్లిక్ న్యూస్)**

పెద్దవడుగూరు మండలం కస్తూరిబా పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని పదవ తరగతి పరీక్షలలో సత్తా చాటిన విద్యార్థి జయ శ్రీ 600 మార్కుల గాను 590 మార్కులు సాధించి పెద్దవడుగూరు మండల టాపర్గా నిలిచింది.తల్లిదండ్రుల ఆనందం వ్యక్తం చేస్తూ కష్టానికి విలువ విజయం. ఉపాధ్యాయులు స్నేహితులు బంధువులు పలువురు జయ శ్రీని అభినందించారు.

## కొత్తపేట గ్రామంలో రీ -సర్వే పై రైతులకు గ్రామ సభ ద్వారా అవగాహన




**గుత్తి ఏప్రిల్ 30 (రిపబ్లిక్ న్యూస్)**

గుత్తి మండలం కొత్తపేట గ్రామంలో భూముల రీ -సర్వేపై అధికారులు అవగాహన ర్యాలీని గురువారం నిర్వహించారు. రీ సర్వే డిప్యూటీ తహాశీల్దార్ పీ.లతా, మండల పాల్గొని ర్యాలీ నిర్వహించారు. డిప్యూటీ తహసిల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్నటువంటి భూములు సర్వే చేసి పట్టాదార్ పాస్ పుస్తకాలు మంజూరు చేస్తామన్నారు. ప్రజలు రీ సర్వేపై ఉన్న అపోహలను తొలగించడానికి గ్రామ సభ ద్వారా అవగాహన సదస్సు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వే సాయి.విఆర్ఓ బాలరాజ్. రైతులు సూరి కిరణ్ సుధాకర తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ జగన్ మోహన్ రెడ్డి హత్య దుర్మార్గపు చర్య

**- బండి ఆత్మకూరు వర్కింగ్ జర్నలిస్టులు**

**బండి ఆత్మకూరు, ఏప్రిల్ 30, (రిపబ్లిక్ న్యూస్) ; -**

ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన చిత్తూరు జిల్లా వీకోట ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్ జగన్మోహన్ రెడ్డి (49) ఉదయం వాకింగ్ చేస్తుండగా అత్యంత కిరాతకంగా కత్తులతో విచక్షణారహితంగా నరికి చంపడం హేయమైనచర్య అని బండి ఆత్మకూరు మండలం వర్కింగ్ జర్నలిస్టుల సంఘం తీవ్రంగా ఖండించడం జరిగింది. జర్నలిస్టు హత్యాకాండను నిరసిస్తూ గురువారం బండి ఆత్మకూరులో మండలంలోని వర్కింగ్ జర్నలిస్టులు నిరసన చేపట్టారు. నిందితులను వెంటనే అరెస్టు చేసి హత్యాకాండకు వెనక ఉన్న సూత్రధారులు, పాత్రధారులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరుతూ తహసిల్దార్ పద్మావతికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు ప్రజాశక్తి విలేఖరి రంగస్వామి, ఆంధ్రజ్యోతి విలేఖరి కొండయ్య మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేసే జర్నలిస్టుల పై అంత పైశాచికత్వం ఎందుకని ప్రశ్నించారు. ఎవరైనా ఒక జర్నలిస్టు ఏదైనా ఒక తప్పుడు వార్త ప్రచురించి ఉంటే వారిపైన లీగల్ గా చర్యలు తీసుకోవచ్చని వారు సూచించారు. కానీ కొందరు అక్రమార్కులు వారి అవినీతి, అక్రమాలు



కప్పిపుచ్చుకునేందుకు హంతకముఠాలు, స్మగ్లర్లు ,రౌడీలు కొందరు నీతిలేని రాజకీయ నాయకులు జర్నలిస్టులపై దాడులు చేయడం, హత్యలు చేయడం వంటి అత్యంత నీచమైన చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. జర్నలిస్టులపై దాడులు, హత్యాకాండ పిరికిపందల చర్యగా వారు అభివర్ణించారు. సమాజంలో ఇలాంటి చీడపురుగులకు ఆస్కారం లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చట్టాలు తీసుకువచ్చి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అవినీతికి పాల్పడుతున్నది ఎవరో సమాజంలో ప్రజలకు అందరికీ తెలుసని వారు అన్నారు. కోట్ల కుంభకోణాలు, అక్రమ దందాలకు పాల్పడుతూ కొందరు రాజకీయ నాయకుల కొమ్ముకాసే అవనీతి చక్రవర్తులు నీతిలేని నాయకులు ప్రజాస్వామ్యంలో ఉండటం సిగ్గుచేటున్నారు. సమాజ సేవలో భాగంగా తమ వంతు బాధ్యతగా కుటుంబ సభ్యులను వదిలేసి యాజమాన్యాలు పెట్టే టార్గెట్లు భరిస్తూ కుటుంబ సభ్యులను వదిలేసి అనునిత్యం సమాజ హితం కోసం పాటుపడుతున్న జర్నలిస్టులపై హత్యలు చేయడం, బెదిరింపులకు పాల్పడడం, దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. అవనితి అక్రమాలకు పాల్పడే నాయకులే ఇలాంటి హత్యలకు కుట్రలు చేయడం ,దాడులు చేయడం జరుగుతుందని ప్రభుత్వం ఇలాంటి అసాంఘిక శక్తులను ఉక్కుపాదంతో అణిచివేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్ జగన్మోహన్ రెడ్డి హత్యను ఆంధ్రప్రదేశ్ లో మేధావులు, ప్రజా స్వామ్యక వాదులు, ప్రజలు, ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించి నిరసన కార్యక్రమాలు చేయాలని కోరుతున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాక్షి రిపోర్టర్ దస్తగిరి, ఆంధ్రప్రభ రిపోర్టర్ షౌకత్ ఆలీ, జనం న్యూస్ వెంకటసుబ్బయ్య, టుడే టీవీ రిపోర్టర్ ఆంజనేయులు, మీ న్యూస్ విలేకరి రామరాజు, పబ్లిక్ వార్త విలేఖరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి టాపర్ విద్యార్థినిలకు ఘన సన్మానం

**మల్లాపూర్ ఏప్రిల్ 30 (రిపబ్లిక్ న్యూస్)**

ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులు బొమ్మెన లాస్యశ్రీ 571, మూడంపల్లి హార్షిణి 559, మరిపెల్లి సహాస్ర 559 లను మరియు ఉపాద్యాయ బృందాన్ని సన్మానించి మిఠాయిలు తినిపించి హార్దిక శుభాకాంక్షలు తెలిపిన గ్రామ సర్పంచ్ తీట్ల లహరి రాజేష్.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇలాగే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి అటు కన్నవారికి, ఉన్న ఊరికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు రాజు







మాట్లాడుతూ, మొత్తం 28 మంది విద్యార్థులకు గాను 16 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాదించారని మొత్తం 28 మంది విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాదించారని, "విద్యార్థుల పట్టుదల, ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీట్ల లహరి రాజేష్, కార్యదర్శి వినీత, కారోబార్ సుధాకర్, వార్డు సభ్యులు బాస రాజరెడ్డి, కలుసాని రాజన్న, మహమ్మద్ బషీర్, కత్తి నరేష్, ప్రధానోపాధ్యాయులు రాజు, ఉపాద్యాయులు రాజన్న, జనార్ధన్, గ్రామస్థులు బొమ్మెన మహేష్, మరిపెల్లి సాయాబు, మూడంపల్లి శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లాలో మళ్ళీ అందుబాటులోకి ఇంధన నిల్వలు

**పెట్రోల్ బంక్‌ల వద్ద కనపడని వాహనచోదకుల క్యూలు -పడిపోయిన చిల్లర దుకాణాల బ్లాక్ మార్కెట్ రేట్లు**





**నంద్యాల ఛీఫ్ క్రైం బ్యూరో, ఏప్రిల్ 30, (రిపబ్లిక్ న్యూస్):** గత రెండు వారాలు పెట్రోలు, డీజిల్ కొరతతో జిల్లాలో వాహనచోదకులు ఎన్నడూ లేని ఇబ్బందులకు గరైయ్యారు. ఇంధనం కోసం గంటలు తరబడి క్యూలైలలో నిలబడి వాహనచోదకులు ఇబ్బందులు పడుతూ పెట్రోలు, డీజిల్ కొని తెచ్చుకునేవారు. ప్రస్తుతకాలంలో పుష్కలంగా అందుబాటులో ఉన్నాయి. గత కొన్ని రోజులుగా సరఫరాలో తలెత్తిన అంతరాయంపై జిల్లా యంత్రాంగం వేగంగా స్పందించి పరిస్థితిని సాధారణ స్థితికి తెచ్చింది. జిల్లావ్యాప్తంగా ఉన్న 223 పెట్రోల్ బంకుల్లో తగినంత పెట్రోల్, డీజిల్ స్టాక్ అందుబాటులో ఉందని జిల్లా అధికారులు ధ్రువీకరించారు.

### పెట్రోల్ బంక్‌ల వద్ద కనపడని వాహనచోదకుల క్యూలు

గత రెండు వారాల క్రితం సోషల్ మీడియాలో వచ్చి వందతులు వలన పెట్రోల్ బంక్‌ల వద్ద వాహనచోదకుల క్యూలలో ఉండి సదరు వాహనచోదకులతో గోడవలు పడుతూ మరి కావాల్సిన పెట్రోలు, డీజిల్ కంటే 10 నుండి 30 లీటర్ల వరకు ఎక్కువగా కొని ఫిలింగ్ స్టేషన్లను సైతం ఖాళీ చేయడం జరిగింది. ఆ సమయంలో జిల్లా అధికారులు వాహనచోదకులు ఎటువంటి ఇబ్బందులు పడవలసిన అవసరం లేదని ఎన్నిసార్లు తెలియజేసిన వారు అర్థం చేసుకపోవడం కొసమేరుపు. గురువారం అన్ని ఫిలింగ్ స్టేషన్ల వద్ద పెట్రోలు, డీజిల్ అందుబాటులోకి వచ్చాయి.

### పడిపోయిన చిల్లర దుకాణాల బ్లాక్ మార్కెట్ రేట్లు

బ్లాక్ మార్కెట్లో పెట్రోల్, డీజిల్ కొరతను ఆసరాగా చేసుకుని కొందరు చిల్లర దుకాణ వ్యాపారస్తులు అక్రమంగా 110.15 ఉన్న లీటర్ పెట్రోల్‌ను రూ.150 వరకు, రూ.97.47/- డీజిల్ రూ.140 వరకు విక్రయించారు. ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ అందుబాటులోకి రావడంతో చిల్లర దుకాణాలలో పెట్రోల్, డీజిల్ రేట్లు కుడా పడిపోయాయి. అనగా ప్రస్తుత బ్లాక్ మార్కెట్ల రేటు లీటర్ పెట్రోల్ రూ.120/-, లీటర్ డీజిల్ రూ.110/- గా విక్రయిస్తున్నట్లు సమాచారం.

# జనగణన పనులు సమగ్రంగా పూర్తి చేయాలి

**హౌస్ లిస్టింగ్‌కు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలి**
**సంక్షేమ పథకాలపై అపోహలు తొలగించాలి**
**- ప్రజల్లో అవగాహన పెంచాలి**
**3,200 పైగా ఎన్యుమరేటర్లతో జిల్లాలో విస్తృత సర్వే ప్రారంభం**
**ప్రతి ఇంటిని కవర్ చేయాలి - ఎలాంటి ప్రాంతం మిస్ కాకూడదు**
**సెల్ఫ్ ఎన్యుమరేషన్ డేటాను ఖచ్చితంగా ధృవీకరించాలి**
**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**



**నంద్యాల, ఏప్రిల్ 30, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో జరగబోయే హౌస్ లిస్టింగ్, జనగణన ప్రక్రియను ఎలాంటి లోపాలు లేకుండా సమగ్రంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల ఒకటో తేదీ నుండి ప్రారంభం కానున్న జనగణన ప్రక్రియలో భాగంగా నిర్వహించే హౌస్ లిస్టింగ్ కార్యక్రమానికి సంబంధించి అన్ని అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. జనగణన నిర్వహణ వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిచిపోతాయనే అపోహలు ప్రజల్లో కలగకుండా స్పష్టమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రజలు ఎలాంటి ఆందోళనలు లేకుండా జనగణనలో పాల్గొనేలా విశ్వాసాన్ని కల్పించడం అత్యంత కీలకమని అన్నారు. ఇక సెల్ఫ్ ఎన్యుమరేషన్ విధానాన్ని ఉపయోగించిన వ్యక్తులు తమ వివరాలను నమోదు చేసిన ఐడీలను సంబంధిత ఎన్యుమరేటర్లకు తప్పనిసరిగా అందజేయేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం 30 మండలాలు, 6 మున్సిపాలిటీలు ఉండగా, మండల స్థాయిలో తహసీల్దార్లు, మున్సిపాలిటీల్లో కమిషనర్లు చార్జ్ ఆఫీసర్లుగా వ్యవహరిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా 3,215 మంది ఎన్యుమరేటర్లు, 560 మంది సూపర్వైజర్లు, 84 మంది ఫీల్డ్ ట్రైనర్లు పాల్గొంటున్నారని తెలిపారు. మే 1 నుంచి 30 వరకు ప్రతి ఇంటికి వెళ్లి వివరాలను సేకరించి అప్‌డేట్ చేయాలని సూచించారు. మండల, ఆర్డీఓ, మున్సిపల్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి, ప్రజలకు అవసరమైన సహాయం అందించాలన్నారు. ఏవైనా సమస్యలు ఎదురైతే 18550 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా సంప్రదించాలని సూచించారు. కార్యక్రమానికి సంబంధించి ఫోటోలు, నివేదికలను సమయానికి పంపించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. చార్జ్ ఆఫీసర్లకు విస్తృత మార్గదర్శకాలు జారీ చేస్తూ, ఎన్యుమరేటర్, సూపర్వైజర్ కిట్లను సరైన సిబ్బందికి మాత్రమే పంపిణీ చేయాలని, ప్రతి కిట్‌కు సంబంధించిన రికార్డులను కచ్చితంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ ద్వారా నమోదైన డేటాను పూర్తిగా ధృవీకరించి, డూప్లికేషన్ లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి గ్రామం, వార్డు పూర్తిగా కవర్ అయ్యేలా హౌస్ లిస్టింగ్ బ్లాక్స్‌ను సమర్థవంతంగా విభజించాలని, ఏ ప్రాంతం మిస్ కాకుండా, ఓవర్‌ల్యాప్ లేకుండా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. రోజువారీ ప్రగతిని సిఎంఎంఎస్ పోర్టల్ ద్వారా పర్యవేక్షించి, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఫీల్డ్ స్థాయిలో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ, చార్జ్ ఆఫీసర్లు స్వయంగా ర్యాండమ్ తనిఖీలు నిర్వహించాలని, ప్రతి భవనం, గృహ సంఖ్యలు సరిగ్గా నమోదు అయ్యాయో లేదో పరిశీలించాలని అన్నారు. ఏదైనా సిబ్బంది పనిని కొనసాగించలేని పరిస్థితిలో వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి, 24 గంటల్లో సమస్యలను పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, స్లమ్ ప్రాంతాలు, వలస కార్మికులు, హోంలెస్, దివ్యాంగుల వంటి వల్నరబుల్ వర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. అడవి, దూర ప్రాంతాలకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి పూర్తి కవరేజ్ సాధించాలని, స్థానికులతో సమన్వయం పెంచాలని అన్నారు. ప్రస్తుత ఉష్ణోగ్రత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఉదయం, సాయంత్రం వేళల్లో ఫీల్డ్ పనులు నిర్వహించాలని సూచించారు. జనగణన వల్ల ఎలాంటి సంక్షేమ పథకాలు నిలిచిపోవని ప్రజల్లో నమ్మకం కల్పిస్తూ విస్తృత ప్రచారం చేపట్టాలని, గడువులోగా అన్ని పనులను పూర్తి చేసేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ

# ఉచిత వైద్య సేవలందించిన నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్



**బండి ఆత్మకూరు, ఏప్రిల్ 30, (రిపబ్లిక్ న్యూస్):-** నంద్యాల నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. గురువారం బండి ఆత్మకూరు మండలం గ్రామీణ వైద్యుల సంఘం,రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో నెరవాటి మల్టీ స్పెషలిటి హాస్పిటల్స్ వారు మండల కేంద్రం బండి ఆత్మకూరులోని జ్యోతి హైస్కూల్లో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు.ఇక్కడికి వచ్చిన రోగులకు ప్రముఖ డాక్టర్లు నెరవాటి వినోద్ కుమార్ చెవి ముక్కు గొంతు వ్యాధి నిపుణులు,నెరవాటి అరుణ కుమారి స్త్రీ వ్యాధి నిపుణులు,డాక్టర్ సుమన్ కుమార్ కందూరి ఎముకలు మరియు కీళ్ళ వ్యాధి నిపుణులు,డాక్టర్ ఫాతిమాబీ స్త్రీ వ్యాధి నిపుణులు,డాక్టర్ పద్మ ప్రియాంక దంత వైద్య నిపుణులు వైద్య సేవలు అందించారు.సుమారు 300 మందికి బి పి, షుగర్, బీఎండీ వంటి పలు రకాల వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు.వీరితో పాటు గ్రామీణ వైద్యుడు షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.ద

# పది పరీక్షల్లో సత్తా చాటిన హెడ్ కానిస్టేబుల్ కుమార్తె



**అనంతపురం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 30,(రిపబ్లిక్ న్యూస్):**
హెడ్ కానిస్టేబుల్ కుమార్తె పది పరీక్షల్లో సత్తా చాటింది. ఈ సందర్భంగా అనంతపురం పట్టణానికి చెందిన విద్యార్థిని ఎం. సుమశ్రీ. గురువారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ఆమె 600 మార్కులకు గాను 595 మార్కులు సాధించి అద్భుత ప్రతిభ కనబరిచింది.అనంతపురం కళ్యాణదుర్గం రోడ్ ప్రాంతానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ చిరంజీవి కుమార్తె సుమశ్రీ, పట్టణంలోని చైతన్య పాఠశాలలో చదువుతోంది. చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి పెంచుకున్న ఆమె, రోజువారీ క్రమశిక్షణతో చదువుతూ ఈ విజయాన్ని సాధించింది. కుటుంబ పరిస్థితులు, తండ్రి వృత్తిలో పడే కష్టాలను ప్రేరణగా తీసుకుని, లక్ష్యసాధనలో నిబద్ధతతో ముందుకు సాగింది.తన విజయంపై సుమశ్రీ మాట్లాడుతూ, "తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వమే నాకు బలం" అని తెలియజేశారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు పూర్తి చేసి మంచి స్థాయికి చేరుకోవాలని విద్యార్థిని పేర్కొంది.సుమశ్రీ సాధించిన ఈ ఫలితంపై కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రులు ఆమెను అభినందిస్తూ, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# పదో తరగతిలో ప్రతిభను కనబరిచిన అక్షర కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు

**ఆందోల్ ప్రతినిధి ఏప్రిల్ 30 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మల్కాపూర్ అక్షర కాన్సెప్ట్ పాఠశాలలో చదివి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించి శు భాకాంక్షలు తెలియపరచిన పాఠశాల ప్రిన్సిపాల్ రాజయ్య పాఠశాల సిబ్బంది




# అత్యధిక మార్కులు సాధించిన కౌసల్య రామారెడ్డి



**నంద్యాల, ఏప్రిల్ 30, (రిపబ్లిక్ న్యూస్):**పట్టణంలోని కేశవరెడ్డి పాఠశాలలో విద్యను అభ్యసంచిన సంజామల కౌసల్య రామారెడ్డి గురువారం వచ్చి పదవ తరగతిలో ఫలితాల్లో 551 మార్కులు సాధించడం జరిగిందని యాజమాన్యం తెలిపారు. అధ్యధిక మార్కులు సాధించడంతో విద్యార్థి కౌసల్య రెడ్డిని పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యయులు, ఉపాధ్యయులు ఎంతగానో అభినంధించడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# పదవి వీరమణ పొందిన పోలీసులను సన్మానించినజిల్లా ఎస్పీ



**కర్నూలు ఏప్రిల్ 30,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు అధికారులు పదవి వీరమణ పొందడం అభినందనీయమని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.
కర్నూలు డిటిసి ఎస్సై జి. మల్లికార్జున , ఆదోని పిసిఆర్ ఎస్సై కె.పి. ప్రహల్లాద, కర్నూలు ఒన్ టౌన్ పియస్ హెడ్ కానిస్టేబుల్ బి. రంగడు గురువారం పదవి వీరమణ పొందారు. ఈ సంధర్బంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్ ను శాలువ, పూలమాలతో కర్నూలు ఎస్పీ సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.
కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీ ని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీ కృష్ణమోహన్, స్పెషల్ బ్రాంచ్ సిఐ మధుసుధన్ రావు, ఆర్ ఐలు నారాయణ , జావేద్ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, పదవి వీరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వైసిపిమండల కన్వీనర్ కుమారుడు వివాహానికి హాజరైన మాజీ మంత్రి బుగ్గన



**బేతంచెర్ల ప్రతినిధి, ఏప్రిల్ 30,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
బేతంచెర్ల మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి కుమారుడు మధుమోహన్ రెడ్డి తో బేతంచెర్ల పట్టణానికి చెందిన బొబ్బల సుధాకర్ రెడ్డి కుమార్తె ,మధు, చంద్రిక,వీరి వివాహం బేతంచెర్ల పట్టణంలోని శ్రీ చౌడేశ్వరి దేవి కళ్యాణ మండపము లో జరిగినది ఈ వివాహానికి హాజరైన రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రిబుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. మాజీ మంత్రి బుగ్గనతోపాటు నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి,మండల సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ మూర్తు జావలి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కాజా హుస్సేన్, మద్దిలేటి స్వామి మాజీ చైర్మన్ సిహెచ్ లక్ష్మిరెడ్డి,వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, డోన్ మండల నాయకులు శ్రీరాములు, ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, గజేంద్ర రెడ్డి, మెట్టు పల్లె వెంకటేశ్వర రెడ్డి, శివరామిరెడ్డి, జడ్పిటిసి రాజకుమార్,సోమేశ్ యాదవ్, బేతంచెర్ల మండలంలోని సర్పంచులు, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు

# అమ్మ ఒడిని మరిపించే బాలసదనం

**ఐసీడీఎస్ ఆర్జేడీ పువ్వుల రోహిణి ప్రశంస**



**అనంతపురం సంక్షేమం,ఏప్రిల్30,( రిపబ్లిక్ న్యూస్ ):** అనంతపురంలోని బాలసదనం అద్భుతంగా తీర్చిదిద్దారు. డార్మెటరీ, వంట గదిని అందంగా తయారు చేశారు. వీటిని చూస్తుంటే అమ్మ ఒడి తలపిస్తోందంటూ ఐసీడీఎస్ కర్నూలు రీజియన్ ఆర్జేడీ పువ్వుల రోహిణి కితాబునిచ్చారు. అనంతపురం బుడ్డప్ప నగర్ లో ఐసీడీఎస్ అనుబంధంగా నిర్వహిస్తున్న బాలసదనాన్ని గురువారం ఆమె పీడీ శశికళతో కలసి సందర్శించారు. రూ.10 లక్షలతో ఆధునికీకరించిన అనంతరం తొలిసారి ఆమె బాలసదనం సందర్శించారు. కార్యాలయంతో పాటు పిల్లలు చదువుకునే గది, డార్మెటరీ, వంట గది, వరిసరాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. సూపరింటెండెంట్ ఖాజీ రఫీమున్నీసా, సిబ్బందిని అభినందించారు. మీ పని తీరు ఎంత అద్భుతంగా ఉందో బాలసదనం చూస్తుంటే ఇట్టే అర్థమైపోతోంది. చాలా సంతోషంగా ఉందంటూ ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.

**నువ్వు గ్రేట్ తల్లీ ... పట్టుదలతో చదువు కొనసాగించు**

అమ్మానాన్నను కోల్పోయి బాలసదనంలో ఆశ్రయం పొందుతూ గురువారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో బోయ నందిని అనే విద్యార్థిని 351 మార్కులు సాధించింది. ఆ విద్యార్థినిని ఆర్జేడీ పువ్వుల రోహిణి అభినందించారు. శభాష్ తల్లీ.. నీకు మంచి భవిష్యత్తు ఉంది. కసి, క్రమశిక్షణ, పట్టుదలతో చదువు కొనసాగించు. మాలాగా నువ్వు కూడా గెజిటెడ్ ఆఫీసర్ కావాలి అంటూ స్ఫూర్తినింపారు. విద్యార్థినికి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థినికి కావాల్సిన డ్రెస్సులను తాను కొనిస్తానంటూ పీడీ శశికళ ప్రకటించారు. మిగిలిన విద్యార్థులు కూడా నందినిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అంతకు ముందు శిశుగృహ, బుడ్డప్పనగర్, విజయనగర్, నవోదయ కాలనీల్లోని అంగన్వాడీ కేంద్రాలను ఆర్జేడీ రోహిణి తనిఖీ చేశారు. కార్యక్రమంలో డీసీపీఓ మంజునాథ్, సీడీపీఓలు సౌజన్య, ఉమాశంకరమ్మ, సూపరింటెండెంట్ ఉమా, చిల్డ్రన్ హోం సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిట్స్ తో రోడ్డుపై కుప్పకూలిన వ్యక్తి కాపాడిన ట్రైనీ ఐపీఎస్ అధికారి అశ్విన్ మణిదీప్

**అభినందించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్**



**రిపబ్లిక్ క్రైమ్, ఏప్రిల్ 30, అనంతపురం**

అనంతపురం నగరంలో ఒక హృదయానికి హత్తుకునే ఘటన చోటుచేసుకుంది. రఘువీరా టవర్స్ సమీపంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి అకస్మాత్తుగా మూర్ఛతో రోడ్డుపై కుప్పకూలాడు. అదే సమయంలో తన వాహనంలో అటుగా వెళ్తున్న ట్రైనీ ఐపీఎస్ అధికారి అశ్విన్ మణిదీప్ పరిస్థితిని గమనించి వెంటనే స్పందించారు.సదరు వ్యక్తి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని గుర్తించిన ఆయన, ఆలస్యం చేయకుండా తన వాహనంలోనే అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఆయన సిబ్బంది సహకారంతో బాధితుడిని అత్యవసర వైద్య విభాగంలో చేర్పించి సకాలంలో చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం అవుట్‌పోస్ట్ ఎస్ఐ సాకే త్రిలోకనాథ్ ద్వారా బాధితుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అతని పేరు వెంకటేష్ అని, నగరంలోని 5వ రోడ్డుకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. మూర్ఛ వ్యాధి కారణంగా అకస్మాత్తుగా కుప్పకూలినట్లు వైద్యులు నిర్ధారించారు. సమయస్ఫూర్తితో స్పందించి ఒక ప్రాణాన్ని కాపాడేందుకు కృషి చేసిన అశ్విన్ మణిదీప్ మానవత్వాన్ని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ ఘటన సమాజంలో సేవాభావం, బాధ్యతాయుత వ్యవహారానికి ఒక ఉత్తమ ఉదాహరణగా నిలిచింది.

# సుదీర్ఘకాలం అనగా 37 సంవత్సరాలు పోలీస్ శాఖకు సేవలు అందించడం ఎంతో అభినందనీయం

**మీ ముందున్న జీవితంలో కుటుంబంతో సంతోషంగా జీవించాలి**

**ఎస్ ఐ నాగరాజుకి పదవి విరమణ వీల్కోలు అందజేసిన నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పి ఎం జావళి ఆల్ఫోన్స్**






**నంద్యాల క్రైం, ఏప్రిల్ 30, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు పదవీ విరమణ వీల్కోలు సమావేశం నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం. జావళి ఆల్ఫోన్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం పాటు నిరుపమానమైన సేవలు అందించిన నాగరాజు గురువారం పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. 1989 బ్యాచ్‌కు చెందిన నాగరాజు పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. తన విధి నిర్వహణలో చూపిన అంకితభావంతో హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ స్థాయిల నుండి ఎదుగుతూ, నేడు సబ్-ఇన్ స్పెక్టర్ హోదాలో పదవీ విరమణ పొందడం గర్వకారణమని తెలిపారు. దాదాపు మూడు దశాబ్దాలకు పైగా పోలీస్ శాఖలో, ప్రజలకు ఆయన అందించిన సేవలు మరువలేనివి. ఆయన ప్రతిభకు మరియు కృషికి నిదర్శనంగా తన కెరీర్‌లో అనేక నగదు బహుమతులు, జి.ఎస్.సిలను అందుకున్నారు. పోలీస్ ఉద్యోగం అనేది 24/7 బాధ్యతలతో కూడుకున్నదని, అటువంటి క్లిష్టమైన వృత్తిలో ఉంటూ కూడా నాగరాజు గారు విజయవంతంగా సేవలు అందించగలిగారంటే, దానికి వారి భార్య మరియు కుటుంబ సభ్యుల తోడ్పాటు ఎంతో ఉందని ప్రత్యేకంగా ప్రస్తావించారు. కుటుంబ బాధ్యతలను చక్కగా నిర్వహిస్తూ ఆయనకు అండగా నిలిచిన వారి కుటుంబాన్ని ఈ సందర్భంగా అభినందించారు. నాగరాజుకి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి విశ్రాంతి జీవితం కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, సంతోషంగా గడవాలని నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు బాబు,నాగరాజు కుటుంబ సభ్యులు, తోటి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పదో తరగతిలో మెరిసిన ప్రసూన



**అనంతపురం / కుందుర్పి ఎడ్యుకేషన్, ఏప్రిల్ 30, (రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం జిల్లా కుందుర్పి మండలం మహంతపురం గ్రామానికి చెందిన పి. ప్రసూన పదో తరగతి ప్రవేశ పరీక్షా ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకుంది. మొత్తం 600 మార్కులకు గాను 564 మార్కులు సాధించి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించడం ద్వారా గ్రామానికి గర్వకారణంగా నిలిచింది.

ప్రసూన జీవిత ప్రయాణం సవాళ్లతో నిండినదే. తండ్రి కే. ప్రసాద్ మరణం తర్వాత కుటుంబ బాధ్యతలు అన్నీ తల్లి ఎం. ఉమాదేవి భుజాలపై పడినా, తన కూతురి చదువుపై ఎలాంటి రాజీ పడకుండా నిరంతరం ప్రోత్సహిస్తూ ముందుకు నడిపించారు. తల్లి కష్టాన్ని అర్థం చేసుకున్న ప్రసూన చదువుపై పూర్తిగా దృష్టి సారించి కష్టపడి ఈ ఫలితాన్ని సాధించింది.ప్రతిరోజూ క్రమబద్ధంగా చదువుకోవడం, ఉపాధ్యాయుల సూచనలు పాటించడం, సమయాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం ఆమె విజయానికి ప్రధాన కారణాలుగా కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ప్రతికూల పరిస్థితుల్లోనూ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా ముందుకు సాగిన తీరు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు ప్రసూనను హృదయపూర్వకంగా అభినందించారు. "తండ్రి లేకపోయినా తల్లి అండతో ఇంత మంచి మార్కులు సాధించడం గొప్ప విషయం" అని కొనియాడుతున్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత విద్యలు అభ్యసించి మంచి స్థాయికి ఎదిగి కుటుంబానికి, గ్రామానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నారు.

# జలహారతి - జలధార పనులను వేగవంతం చేయాలి

**2834 పనుల్లో 671 మాత్రమే గ్రౌండ్‌డ మిగిలిన వాటిపై త్వరిత చర్యలు**

**కొత్త పనులను వెంటనే గుర్తించి లాగిన్‌లో నమోదు చేయాలి**

**మే 2న హనుమంతునిగుండంలో జలధార - జలహారతి కార్యక్రమం**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాలి**



**నంద్యాల, ఏప్రిల్ 30, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో 'జలహారతి-జలధార' కార్యక్రమం అమలు వేగాన్ని పెంచుతూ, ప్రతి పనిని నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డ్వామా, జలవనరుల శాఖ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణకు 'జలహారతి -జలధార' కార్యక్రమం అత్యంత కీలకమని పేర్కొన్నారు. జిల్లాలోని 489 గ్రామ పంచాయతీలలో ఇప్పటివరకు 335 గ్రామాల్లో వాటర్ కన్జర్వేషన్ నిర్మాణాలను ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తనిఖీ చేసారని మిగిలిన 154 గ్రామ పంచాయతీలలో ఉన్న అన్ని నిర్మాణాల తనిఖీలను శుక్రవారం ఉదయం 6 గంటలలోపు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. జలధార' కార్యక్రమం కింద మొత్తం 1834 పనులు మంజూరు కాగా, వాటిలో ఇప్పటివరకు 671 పనులు మాత్రమే గ్రౌండ్ అయినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఇంకా ప్రారంభం కాని 1163 పనులను ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించి వేగవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణతో లక్ష్యాలను సాధించాలని సూచించారు. అదేవిధంగా, గ్రామాల్లో అవసరమైన కొత్త పనులను గుర్తించి వెంటనే కలెక్టర్ లాగిన్‌లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ప్రణాళికాబద్ధంగా పనులను చేపట్టి నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మే 2వ తేదీన కొలిమిగుండ్ల మండలంలోని హనుమంతునిగుండం వద్ద 'జలధారజలహారతి' ప్రధాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు హాజరవుతారని, అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు అవసరమైన అన్ని పనులను ముందుగానే సిద్ధం చేసి, కార్యక్రమం విజయవంతం అయ్యేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో నీటి సంరక్షణకు ఈ కార్యక్రమం కీలక మైలురాయిగా నిలవాలని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# ప్యాపిలి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు -జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**

**నంద్యాల క్రైం, ఏప్రిల్ 30, (రిపబ్లిక్ న్యూస్):?** ప్యాపిలి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్మూలనకు పోలీసు యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ పేర్కొన్నారు. గురువారం ఆయన ప్యాపిలి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులను పరిశీలించి, పెండింగ్ కేసుల వివరాలు, సిసిఎన్టిఎస్ పనితీరుపై స్వయంగా పరిశీలించడం జరిగింది. అనంతరం మండలంలోని నేరాల సరళిపై సిబ్బందితో సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ మండలంలో ప్రస్తుతం పరిస్థితి ప్రశాంతంగా ఉందని, అయితే గత ఏడాది కాలంగా కొన్ని గ్రామాల్లో కొన్ని అనుకోని సంఘటనలు జరిగాయని, పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందిని ఆదేశించారు. నాటుసారా తయారీ, విక్రయాల నియంత్రణలో జూదం, అరికట్టడంలో ప్యాపిలి పోలీసులు చూపిన చొరవను ఎస్పీ అభినందించారు. తనిఖీల్లో భాగంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై అనగా అక్రమ మద్యం, నాటు





సారాయి, జూదం, మట్కా మొదలగు వాటి నిర్మూలనకు తీసుకున్న చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ మట్కా, బెట్టింగ్, జూదం ఆడేవారికి ఎస్పీ గారు గట్టి హెచ్చరిక జారీ చేశారు. "ఆన్‌లైన్ వేదికగా ఆడుతున్నప్పటికీ, నిందితుల ఆర్థిక లావాదేవీల రికార్డులు మా వద్ద ఉంటాయి. అటువంటి వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని స్పష్టం చేశారు.ప్రజలకు విజ్ఞప్తి:"పోలీస్ స్టేషన్ ప్రజలందరిది. ప్రజలకు ఎటువంటి వ్యక్తిగత లేదా సామాజిక సమస్యలు ఉన్నా నిస్సంకోచంగా పోలీస్ స్టేషన్‌ను గానీ, సర్కిల్ ఆఫీస్‌ను గానీ సంప్రదించవచ్చు. అక్కడ సమస్య పరిష్కారం కాకపోతే డీఎస్పీ లేదా నేరుగా నన్ను సంప్రదించవచ్చు. పోలీసులు 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉంటారు" అని ఆయన తెలిపారు. ముఖ్యంగా నాటుసారా విక్రయాలు, జూదం వంటి సామాజిక రుగ్మతలపై సమాచారం అందించి ప్యాపిలిని ఒక ప్రశాంతమైన, అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దడంలో ప్రజలు సహకరించాలని ఆయన కోరారు

# డోన్ పట్టణంలో విస్తృతంగా పర్యటన..

**.. పట్టణంలో పరిస్థితులపై ఆరా**

**అనంతరం డోన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ**

**పలు రికార్డులు తనిఖీ...**

**సీసీటి ఎన్ ఎస్ పనితీరుపై స్వయంగా పరిశీలన**

**శాంతిభద్రతల విషయంలో రాజీలేకుండా విధులు నిర్వహించండి**

**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**

**నంద్యాల క్రైం, ఏప్రిల్ 30, (రిపబ్లిక్ న్యూస్):** డోన్ పట్టణంలో జిల్లా ఎస్పీ గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలోని తాజా పరిస్థితులను, శాంతిభద్రతల పరిరక్షణ, మీరు నియంత్రణలో తీసుకున్న చర్యలపై ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆరా తీశారు. అనంతరం ఈ పర్యటనలో భాగంగా డోన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ నిర్వహణ,వివిధ కేసులలో పట్టుబడ్డ వాహనాల వివరాలు,పలు రికార్డులను, పెండింగ్ కేసుల పురోగతిని





ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖలో కీలకంగా మారిన సీసీటిఎన్ఎస్ పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించారు. సిస్టమ్స్ వినియోగం డేటా ఎంట్రీ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు.స్టేషన్‌లోని పలు కీలక రికార్డులను తనిఖీ చేసి, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకొని పోలీసు అధికారులకు, సిబ్బందికి ఎస్పీ దిశానిర్దేశం చేస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. నేర నియంత్రణే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలి. ప్రజలకు మెరుగైన సేవలందించడంలో ఎటువంటి జాప్యం జరగకూడదు." ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తీసుకోవలసిన చర్యలపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వాటిని అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ప్రతిరోజు విజిబుల్ పోలింగ్ నిర్వహించాలని, ప్రతి చోట పోలీసు పోలీసుల ఉనికి నిర్ధారించేలా చర్యలు తీసుకోవడం ద్వారా నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ జరుగుతుందని అధికారులను ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడకుండా, అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# కార్మికుల రక్షకుడు అంబేడ్కరుడు



**పాణ్యం ప్రతినిధి ఏప్రిల్ 30 (రిపబ్లిక్ న్యూస్) :**
భారత దేశంలోని జనాభాలో 52.8% కార్మికులు ఉంటే ఇందులో 7 శాతం మంది మాత్రమే సంఘ టిత రంగంలో ఉన్నారు. మిగిలినవారు అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారు. ఏ దేశ అభివృద్ధి అయినా ఆ దేశ కార్మికులపై ఆధారపడి ఉంటుంది. దేశానికి సంపద సృష్టిస్తూ... ఆర్థిక రంగానికి వెన్నె ముకగా ఉన్న కార్మికుల కష్టాలను, యాజమాన్యం దోపిడీని చదివి అవగాహన చేసుకున్న అంబేడ్కర్ వారి ఉన్నతికి అనేక ప్రతిపాదనలు చేశారు. బ్రిటిష్ పాలనలోనే కొన్నింటిని సాధించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కార్మికులకు తానేం చేయాలనుకున్నారో వాటిని చట్టాలుగా వచ్చేలా చేశారు.
1902లో కేరళ రాష్ట్రానికి చెందిన మహాత్మ అయ్యంకాళీ అసంఘటిత రంగ కార్మికుల కోసం చేసిన పోరాటం నుంచి స్ఫూర్తి పొందిన అంబేడ్కర్ భారతదేశంలోని యావత్ కార్మిక లోకానికీ బానిసత్వం నుంచి విముక్తి కల్పించి వారికి కనీస మానవ అవసరాలను, హక్కులను కల్పించ డానికి కార్మికులు, కర్షకులు అట్టడుగు వర్గాల కోసం 1936 ఆగస్టు 15న 'ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించారు. 1937లో ప్రావిన్సులకు జరిగిన ఎన్నికల్లో 15 సీట్లను గెలుచు కున్నారు. ముంబై లెజిస్లేటివ్ అసెంబ్లీలో 1937 నుండి 1942 వరకు సభ్యునిగా, ప్రతిపక్ష నాయకుడిగా ఉండి 1942 జూలై 22 నుండి 1946 అక్టోబర్ 21 వరకు వైస్రాయి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్లో లేబర్ మినిస్టర్ గా పని చేశారు. ఈ సమయంలోనే భారత దేశంలో కార్మికుల హక్కులు పురుడు పోసుకున్నాయి.
అప్పటి ప్రభుత్వం కార్మికులు సమ్మె చేయడం చట్ట విరుద్ధమని 1938లో 'ఇండస్ట్రియల్ డిస్ప్యూట్ బిల్లు'ను ప్రవేశపెట్టింది. అంబేడ్కర్ ఇండిపెండెంట్ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో 20 వేల మంది బొంబాయి టెక్స్టైల్ కార్మికులతో పెద్ద ర్యాలీ చేసి సమ్మె అనేది కార్మికుల చట్టబద్ధమైన హక్కు అని ఉద్య మించి దాన్ని సాధించారు. 1947 లో జరిగిన ఏడవ కార్మిక సదస్సులో రోజుకి 14 పని గంటల విధానం స్థానంలో 8 పని గంటలు ప్రతిపాదించారు. అదే తరువాత చట్టమయ్యింది. దేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలంటే నైపుణ్యమైన కార్మికుల అవసరం ఉన్నదని గుర్తించి టెక్నికల్, నాన్ టెక్నికల్ నైపుణ్యం ఉన్న కార్మికులను గుర్తించటానికీ, తక్కువ నైపుణ్యం గల కార్మికులకు శిక్షణ ఇచ్చి నైపుణ్యం గల కార్మికులుగా తయారు చేయడానికీ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి స్థాపనకు పునాది వేశారు.
ఈ దేశ మహిళల కోసం, దేశ కార్మికుల కోసం... మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్, మహిళా కార్మికుల సంక్షేమ నిధి తెచ్చారు. మహిళలు బాల కార్మికుల రక్షణకు చట్టపర చర్యలు తీసుకున్నారు. కార్మికుల మధ్య ఎటువంటి కుల మత ప్రాంతీయ భాష వర్గ లింగ భేదాలు లేకుండా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కనీస



జీతభత్యాల చట్టం అమలు చేయాలని డియర్నెస్ అలవెన్స్, రివిజన్ ఆఫ్ పే స్కేల్ను ఆయన కార్మికులకు సాధించి పెట్టారు.
ఈ దేశ కార్మికుల రక్షకుడైన బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన బాటలో ప్రయాణించి, ఆయన ప్రసాదించిన కార్మిక చట్టాలను ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించుకోవడానికి ప్రతి కార్మికుడు ప్రయత్నించాలి. అందుకు మే డే స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి.

## జనన - మరణ నమోదు వ్యవస్థను క్రమబద్ధీకరించాలి

**ప్రైవేట్ ఆసుపత్రుల డేటా సమయానికి వచ్చేలా దృష్టి సారించండి**

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో శిశువు పేరు లేకుండా జనన సర్టిఫికేట్ జారీ**

**ఏడాది తర్వాత ధృవపత్రాలకు ఆర్డీఓ అనుమతి తప్పనిసరి**

**ప్రభుత్వ ఆసుపత్రి మరణాల నమోదు 7 రోజుల్లో పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 30 (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో జనన, మరణ నమోదు వ్యవస్థను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైద్యాధికారులతో ఐడీసీసీ సమావేశం నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు జనన, మరణ వివరాలను సమయానికి మున్సిపాలిటీలు మరియు గ్రామపంచాయతీలకు అందజేసే విధంగా డేటా రిపోర్టింగ్ను క్రమబద్ధీకరించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో తల్లి డిశ్చార్జ్ సమయంలో శిశువు పేరు లేకుండానే జనన సర్టిఫికేట్ జారీ చేయాలని, అయితే ఒక సంవత్సరంలోపు శిశువు పేరును ఉచితంగా చేర్చే సదుపాయం కల్పించాలన్నారు. ఒక సంవత్సరం తర్వాత జనన లేదా మరణ ధృవపత్రాల జారీకి తప్పనిసరిగా ఆర్డీఓ అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే ప్రైవేట్ ఆసుపత్రుల నుండి ఆన్లైన్ ద్వారా మున్సిపాలిటీలకు చేరే సమాచారం ఆలస్యమవుతున్న దృష్ట్యా, దానిని సమయపాలనతో అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామపంచాయతీల పరిధిలో అంత్యక్రియలకు సంబంధించిన సమాధి ధృవపత్రాలను పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సంభవించే మరణాలను 7 రోజుల్లోపు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి జనన, మరణ నమోదుకు సంబంధించి సీఆర్ఎస్ (CRS) ఫారమ్-1, ఫారమ్-2లను ఆన్లైన్లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని స్పష్టం చేశారు. 30 రోజుల తర్వాత నుండి ఒక సంవత్సరం లోపు నమోదయ్యే జనన, మరణ ధృవపత్రాలను జిల్లా జనన మరణ నమోదు అధికారి (డీఎంహెచ్ఓ) అనుమతితో జారీ చేయవచ్చని, ఇందుకు ఎంఆర్ఓ ప్రక్రియ అవసరం లేదన్నారు. అవసరమైన సీఆర్ఎస్ ఫారమ్లు డీఎంహెచ్ఓ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని, వాటిని సేకరించుకోవాలని కలెక్టర్ వివరించారు. అలాగే ఆసుపత్రికి తీసుకువచ్చే ముందు మరణించిన కేసుల్లో, అంత్యక్రియలు జరిగే ప్రదేశంలోనే మరణ ధృవపత్రాలు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ జూమ్ వీడియో కాన్ఫరెన్స్ లో డిఎంహెచ్ఓ, డా. వెంకటరమణ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బేతంచెర్ల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ

### జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్





**నంద్యాల క్రైం, ఏప్రిల్ 30, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సునీల్ షొరాణ్ గురువారం బేతంచెర్ల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పర్యటనలో భాగంగా స్టేషన్ పరిసరాలను, రికార్డులను మరియు పోలీస్ సిబ్బంది పనితీరును ఆయన నిశితంగా పరిశీలించారు. నేరస్తులను త్వరితగతిన గుర్తించేందుకు వినియోగిస్తున్న ఫింగర్ ప్రింట్ డివైజ్ పనితీరును ఎస్పీ స్వయంగా పరిశీలించారు. సాంకేతికతను అందిపుచ్చుకుని నేర నియంత్రణలో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదాల నియంత్రణకు గుర్తించిన బ్లాక్ స్పాట్స్ ల వద్ద ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరించాలన్నారు. బేతంచెర్ల పట్టణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలలో పర్యటించి అక్కడ ఉన్న తాజా పరిస్థితులు పోలీసుల పనితీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించి పోలీస్ వ్యవస్థపై నమ్మకాన్ని పెంపొందించాలని సూచించారు. "శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడకూడదు. ప్రతి ఒక్క అధికారి బాధ్యతాయుతంగా పనిచేసి నేరరహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం పోలీసు సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డోన్ డిఎస్పి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ముత్యాలపాడు గ్రామంలో మహిళల భద్రతపై అవగాహన




**నంద్యాల క్రైం, ఏప్రిల్ 30, (రిపబ్లిక్ న్యూస్):**



జిల్లా జిల్లావ్యాప్తంగా మహిళల భద్రతపై, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఆదేశాలమేరకు ఆళ్లగడ్డ డీఎస్పీ శ్రీనివాసరావు సూచనలతో ముత్యాలపాడు గ్రామం చాగలమర్రి మండలం నందు ఆళ్లగడ్డ రూరల్ ఇన్స్పెక్టర్ రమణ, చాగలమర్రి సబ్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఆళ్లగడ్డ శక్తి టీం బృందం సబ్ ఇన్స్పెక్టర్ నగీన సహకారంతో మహిళా భద్రతపై సైబర్ క్రైమ్ రోడ్డు ప్రమాదాలపై ప్రస్తుతం జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ మహిళల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన శక్తి ఆప్ యొక్క ప్రాధాన్యతపై క్షుణ్ణంగా అవగాహన కల్పించడంతోపాటు మహిళల సెల్ఫోన్లో శక్తి యాప్ నిక్షిప్తం చేయడం జరిగింది. అనంతరం సైబర్ క్రైమ్, కొత్త చట్టాలు , సెల్ఫోన్ విషయంలో తల్లిదండ్రులు పిల్లలకు చెప్పవలసిన ముఖ్యమైన అంశాల గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సవివరంగా తెలియజేయడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పోలీసు వారి సూచనలు వాహనదారులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని ఈ విషయంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని తెలిపారు. అత్యవసర సమయంలో ఉపయోగించవలసిన పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్స్ 100, 112, 1930, 1091, శక్తి టీం నెంబర్ 7993485111 మొదలగు వాటిని గురించి వివరించి అవగాహన కల్పించి, అనంతరం ఊరిలో ర్యాలీ నిర్వహించడం జరిగింది.

## హైదరాబాద్, బెంగళూరు నుండి వెళ్లే హజ్ యాత్రికులకు పకడ్బందీగా ఏర్పాట్లు

**అధికార యంత్రాంగాన్ని ఆదేశించిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**హజ్ యాత్రికులకు ఏర్పాట్లపై సచివాలయంలో సమీక్ష**

**ఆయా రాష్ట్రాల అధికారులతో సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి ఫరూక్ ఆదేశం**



**అమరావతి ఏప్రిల్ 30 (రిపబ్లిక్ న్యూస్):**
హజ్-2026 యాత్రలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కు చెందిన హజ్ యాత్రికులకు హైదరాబాద్, బెంగళూరు ఎంబార్కేషన్ కేంద్రాల వద్ద పకడ్బందీగా ఏర్పాట్లు, వసతులు కల్పించాలని రాష్ట్ర మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు.మే 4 వ తేదీ నుండి హజ్ యాత్రకు హైదరాబాద్ , బెంగళూరు నుండి బయలుదేరే యాత్రికులకు ఏర్పాట్ల కల్పనపై అధికారులతో మంత్రి ఫరూక్ సమీక్ష చేశారు.గురువారం సచివాలయం లోని మూడవ బ్లాక్ లో సమావేశం మందిరంలో సమీక్ష జరిగింది. మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అధ్యక్షతన జరిగిన సమీక్షలో రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారుడు ఎంఎ షరీఫ్, మైనారిటీ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష, సభ్యులు, సీఈఓ గౌస్ పీర్ తో పాటు సంబంధిత పర్యవేక్షణ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఏపీ నుంచి ప్రస్తుత ఏడాది దాదాపు 2000 మంది యాత్రికులు హజ్ యాత్రకు వెళ్ళనున్నట్లు మంత్రి ఫరూక్ వెల్లడించారు. ఇందులో ఏప్రిల్ 18, 19 తేదీలలో రెండు విడతలుగా విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుండి 333 మంది యాత్రికులు తరలి వెళ్లిన విషయం ను మంత్రి గుర్తు చేశారు. మిగతా యాత్రికులు హజ్ యాత్రకు వెళ్ళేందుకు హైదరాబాద్, బెంగళూరు ఎంబార్కేషన్ కేంద్రాలను ఎంచుకోవడం జరిగిందన్నారు.

**మే 4 నుంచి 21 తేదీల మధ్యలో దశలవారీగా హజ్ కు..**
హైదరాబాద్ నుండి 1202 మంది యాత్రికులు, బెంగళూరు నుండి 447 మంది యాత్రికులు మే 4 వ తేదీ నుండి 21 తేదీ మధ్యలో దశలవారీగా హజ్ యాత్రకు బయలుదేరడం జరుగుతుందని, వీరందరికీ రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో అవసరమైన అన్ని చర్యలను చేపట్టడం జరుగుతుందని మంత్రి ఫరూక్ వెల్లడించారు.ఇతర రాష్ట్రాలలోని విమానాశ్రయాల ద్వారా హజ్ కి వెళ్లే యాత్రికులందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా, తగిన ఏర్పాట్లు, వసతి, వైద్య సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని మైనారిటీ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్ కు మంత్రి ఫరూక్ సూచించారు. హైదరాబాద్, బెంగళూరు ఎంబార్కేషన్ కేంద్రాలను ఉపయోగించే ఆంధ్రప్రదేశ్ యాత్రికుల కోసం అవసరమైన ఏర్పాట్లలో భాగంగా నోడల్ అధికారులను నియమించడం, వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులైన యాత్రికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక సహాయ సేవల ఏర్పాట్లను పగడ్బందీగా చేయాలని సమీక్షలో నిర్ణయించారు. ఎంబార్కేషన్ కేంద్రాల వద్ద యాత్రికులకు భద్రమైన, పరిశుభ్రమైన వసతి ఏర్పాట్లును ఆయా రాష్ట్రాల అధికార యంత్రాంగం, హజ్ కమిటిల సమన్వయం తో ముందుకు సాగాలని అధికార యంత్రాంగానికి మంత్రి ఫరూక్ దిశా నిర్దేశం చేశారు. మంచి వసతి, నాణ్యమైన, ఆరోగ్యకరమైన భోజన వసతి, శుద్ధజల తాగునీటి సదుపాయాలు, సేవలందించే సంస్థలను ఎంపిక చేయడం, వాటిపై పర్యవేక్షణ విధానం అమలు చేయడం, విమానాశ్రయ ప్రాంతాల్లో ప్రథమ చికిత్స, అత్యవసర వైద్య సదుపాయాలు కల్పించడం వంటి అంశాలుపై ఆయా రాష్ట్రాల పర్యవేక్షణ బృందాలతో సమన్వయంతో పని చేయాలన్నారు.చెక్-ఇన్, బోర్డింగ్ ప్రక్రియలను సులభతరం చేయడం, సహాయ కేంద్రాలు, క్షేత్రస్థాయిలో సహాయక సిబ్బంది నియామకం, విమానాల రాకపోకల వివరాలు, లగేజి నిబంధనలపై ఎప్పటికప్పుడు హజ్ యాత్రికులకు సమాచారం అందించడం, డాక్యుమెంట్ల ధృవీకరణ, తక్షణ సమస్యల పరిష్కారానికి సహాయ కేంద్రాల ఏర్పాటు, భద్రతా సిబ్బంది నియామకం, గుర్తింపు ధృవీకరణ, రద్దీ నివారణ చర్యలు, రోజువారీ సమీక్షలు, ఫిర్యాదు కౌంటర్ల ఏర్పాటు వంటి అంశాలు పై మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకొని యాత్రికులు అందరూ తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ, ప్రభుత్వ సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ హజ్ యాత్రికులకు విజ్ఞప్తి చేశారు.

## వేసవి సెలవుల్లోనే 'మన బడిమన భవిష్యత్తు' పనులు పూర్తి చేయాలి

**868 పాఠశాలల్లో పెండింగ్ పనులపై కలెక్టర్ కఠిన ఆదేశాలు**

**రూ. 12.34 కోట్ల నిధులతో మౌలిక వసతుల అభివృద్ధి వేగవంతం**

**టాయిలెట్లు, తాగునీరు, విద్యుత్ పనులకు ప్రాధాన్యం**

**విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించడమే లక్ష్యం**

**మన బడి - మన భవిష్యత్తు కార్యక్రమంలో పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 30 (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో అమలవుతున్న మన బడి - మన భవిష్యత్తు కార్యక్రమం కింద రెండో విడతలో మంజూరైన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని వందేమాతరం సమావేశ మందిరంలో మన బడి - మన భవిష్యత్తు పెండింగ్ పనులపై సంబంధిత ఎంఈఓ లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, మన బడి - మన భవిష్యత్తు కార్యక్రమం కింద రెండో విడతలో మంజూరై ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంఈఓలు మరియు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. జిల్లాలో సుమారు 868 పాఠశాలల్లో వివిధ మౌలిక వసతుల పనులు ఇంకా పూర్తి కావాల్సి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పనుల పూర్తి కోసం దాదాపు రూ. 12.34 కోట్లు నిధులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగించి, పనులను ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల మేరకు, వేసవి సెలవులను సద్వినియోగం చేసుకొని అన్ని పెండింగ్ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా పాఠశాలల్లో టాయిలెట్లు, తాగునీటి సదుపాయం, విద్యుద్దీకరణ వంటి ప్రాథమిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమం కింద అప్పర్ ప్రైమరీ, హైస్కూల్ మరియు ఎలిమెంటరీ పాఠశాలల్లో పనులు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ పనులను సర్వ శిక్షా అభియాన్ పథకం కింద అమలు చేస్తున్నామని వివరించారు. పాఠశాలల అభివృద్ధి ద్వారా విద్యా ప్రమాణాలను పెంచడమే కాకుండా, విద్యార్థులకు సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com